


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 27 నవంబర్ 2025

పేజీలు 15








# కష్టాల్లో.. షికారీలు...

- వర్షాలకు కారుతున్న గృహాలు
- డ్రైనేజీకి ఇబ్బందులు
- విద్యుత్ సౌకర్యం లేని వీధులు
- మరుగుదొడ్ల సౌకర్యాలకు కరువు
- రాత్రులందు పాముల బెడద
- ఇందిరమ్మ గృహాల స్థానంలో ఎన్టీఆర్ గృహాలను ఏర్పాటు చేయాలని వినతి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్**

పేరులోనే ఉన్నది పెన్నిధి అన్నట్లు.. షికారు లోనే ఉన్నది హుషారు అన్నట్లు .. షికారులు చెట్టు బుట్టలను ఆశ్రయిస్తూ, రాత్రులందు తమకున్న సదుపాయాలతో తలదాచుకుంటున్నారు. షికారీలకు ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇవ్వడంతో అవి కాలం చెల్లడంతో కొద్దిపాటి వర్షాలకి ఉరుస్తుండడం, దీంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. వీధులకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో రాత్రులందు పాముల బెడద తప్పడం లేదు. ఉన్న గృహాలకు డ్రైనేజ్ సమస్య తీరని సమస్యగా తయారైంది. పగలు ఏ చెట్టో, బుట్టనో ఆశ్రయించి కాలం వెళ్ళదీసినప్పటికీ రాత్రులందు తలదాచుకోవడానికి కొంతమంది షికారీలు పడరాని పాట్లు పడుతున్నారు.

వివరాలు 2లో

### భూములు ఇచ్చిన పట్టాలు లేవు



భూములు ఇచ్చిన పాసు పుస్తకాలు ఇవ్వలేదు. భూములు ఎక్కడ ఉన్నాయో తెలియడం లేదు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ డబ్బులు పడలేదు. కాలనీలో కనీస సౌకర్యాలు లేవు. ముఖ్యంగా భూముల విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని న్యాయం చేయాలి..

నాగేంద్ర-షికార్ కాలనీ

ప్రతి రైతు ముఖంలో సంతోషం చూడడమే

# రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం..

రసాయన రహిత వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట



4లో


# రాజ్యాంగం 146 కోట్ల భారతీయుల ఆత్మ..

శాసనసభ్యులు గురజాల జగన్మోహన్..

4లో



# రైతన్నా మీకోసం విజయవంతం చేయాలి



## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** రైతన్నా మీకోసం సర్వే కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయం నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా మూడవ రోజు రైతన్న మీకోసం అనే కార్యక్రమం ద్వారా రైతుల సర్వే జరుగుతుందని జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు, మండల అధికారులు, ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాలను విజయవం తం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న 2.50లక్షల మంది రైతుల ఇళ్లకు వెళ్లి కల్టివేటర్ యాప్ లో రైతుకు ఎంతపోలం ఉంది, ఏ పంట వేస్తున్నారు, దిగుబడులు ఎలా వస్తున్నాయి, రైతుకు ఏ విధమైన అవసరం ఉంది తదితర వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ టీమ్ లు ఇంటింటికీ వెళ్లి జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. ఎం.పి.డిఓ లు, తహశీల్దార్లు, మండల వ్యవసాయాధికారులు క్లస్టర్ వారీగా సచివాలయ సిబ్బందిని ప్రతి గ్రామానికి నియమించాలని ఆదేశించారు.. రైతుల ఇంటి వద్దకు వెళ్లి డోర్ టు డోర్ సర్వే చేయాలని సంబంధిత మండల అగ్రికల్చర్ అధికారులను జిల్లా కలెక్టర్

మిగతా 2లో..

# వెలంపాడు టైల్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు..

## కార్మికులు మృతి..

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్,** శ్రీకాళహస్తి మండలం వెలంపాడు టైల్స్ ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్ కావడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందారు, మరి కొంతమంది కార్మికులు గాయపడ్డారు, కార్మికులను వెంకటగిరి ఆసుపత్రికి యాజమాన్యం తరలించారు. చనిపోయిన కార్మికులు, గాయపడ్డ కార్మికులు వలస కూలీలు ఉన్నారు.



5లో

# ఎస్పీ కార్యాలయంలో రాజ్యాంగ అవతరణ దినోత్సవం



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిందని, దీనిని గుర్తుచేసుకుంటూ ఈ రోజును "సంవిధాన్ దివస్"గా ప్రతి సంవత్సరం జరుపుకుంటామని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., తెలిపారు. రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చి భారత గణతంత్ర వ్యవస్థకు బలమైన పునాది వేసిందని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు మాత్రమే కాకుండా కర్తవ్య బాధ్యతలను కూడా స్పష్టంగా సూచిస్తుందని పేర్కొన్నారు.రాజ్యాంగం కేవలం ప్రభుత్వ పత్రం మాత్రమే కాదు, ఇది భారత ప్రజాస్వామ్యానికి ఆత్మ, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలకు మూలాధారం అని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ఈ రాజ్యాంగ సూత్రాలను మార్గదర్శకంగా తీసుకుని ప్రజలకు నిబద్ధతతో,

మిగతా 2లో..

మొదటిపేజీ తరువాయి వార్తలు

## రైతన్నా మీకోసం విజయవంతం చేయాలి

ఆదేశించారు. ప్రస్తుత సీజన్లో రైతులకు పెట్టుబడిగా అన్నదాత సుఖీభవ ద్వారా నగదు జమ అయినదా లేదా అని అడిగి డోర్ టు డోర్ సర్వే చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడి అగ్రికల్చర్, జెడి హార్టికల్చర్, జేడి సెరికల్చర్, ఏడి మార్కెటింగ్, జె డి వెటర్నరీ అన్ని మండలాల తాహసిల్దార్లు, ఎంపిడిఓలు, ఎన్ హెచ్ఓలు,అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో రాజ్యాంగ అవతరణ దినోత్సవం

న్యాయబద్ధంగా, పారదర్శకంగా సేవ చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో పోలీసుల పాత్ర కీలకమైందని, బలహీన వర్గాల రక్షణ, చట్టం అమలులో నిష్పాక్షికత, విధులలో సమర్పణ అత్యవసరమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు (శ్రీనివాసులు,( పరిపాలన) శ్రీనివాసరావు, (ఏఆర్) రమేష్, డీఎస్పీ ఎస్బి వెంకటనారాయణ, సాయుధ దళ డీఎస్పీలు, ఆర్ఐలు, డీపీవో సిబ్బంది పాల్గొన్నారు. అందరూ కలిసి రాజ్యాంగ విలువలను కాపాడేందుకు మళ్లీ ఒకసారి ప్రమాణం చేశారు.

## కష్టాల్లో 'షికారీ'లు

కొంతమందికి మరుగుదొడ్లు లేకపోవడంతో పరదాలు మాటున కార్యక్రమాలను నిర్వహించడం పరిపాటి. షికారీలు వివరాల మేరకు వెదురుకుప్పం మండలం నక్కల కాలనీలో సుమారు 30 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. వీరికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చారు. అవి కొన్ని పాడుబడి పోయాయి. మరికొన్ని కొద్దిపాటి వర్షాలకే ఉరుస్తున్నాయి. రెండు దశాబ్దాల క్రితం ఎకరం నుంచి రెండు ఎకరాల వరకు భూములు ఇచ్చారు. కానీ అవి ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి. పట్టాదారు పాస్ పుస్తకాలు లేవు. భూముల వివరాలు ఆన్లైన్లో నమోదు కాలేదు. దీంతో పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల కింద లబ్ది పొందలేకపోతున్నాం. దీనిపై పలుమార్లు తహసిల్దారు కార్యాలయం చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని షికారీ లు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు చొరవ చూపి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరుగుదొడ్లు, బాత్రూములు లేకపోవడంతో పరదాలు కట్టుకొని స్నానాలు చేస్తున్నామని మహిళలు తెలిపారు. వానొస్తే ఇల్లు ఉరుస్తోంది. మురుగునీటి కాలువలు లేవు. ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు పెరిగాయి. వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. తాగునీటి పైపులైనుకు పివిసి పైపులు అమర్చడంతో అవి పగిలిపోతున్నాయి.

## భారత దేశ ఆత్మ మన రాజ్యాంగం



**గుడిపాల, మేజర్ న్యూస్:** స్థానిక సిఎస్ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ మాట్లాడుతూ భారత దేశ ఆత్మ మన రాజ్యాంగం అన్నారు. భారత రాజ్యాంగం హక్కులు, రక్షణ, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సోదర భావం వంటి విలువలకు ప్రతిబింబమన్నారు. డాక్టర్ అంబేద్కర్ లాంటి మేధావి కృషి ఫలితంగా తయారైన మన రాజ్యాంగ విలువలను గౌరవించాలన్నారు. రాజ్యాంగం కేవలం పత్రం కాదని ఇది దేశం యొక్క ఆత్మ అన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా జీవిస్తూ న్యాయమైన సమానత్వముతో కూడిన సమాజ నిర్మాణంలో పాలుపంచుకోవాలన్నారు. తరువాత కార్యక్రమంలో భారత రాజ్యాంగం యొక్క ప్రతిజ్ఞను విద్యార్థుల చేత చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షా.. అంటూ మాక్ అసెంబ్లీలో విద్యార్థులు / చంద్రగిరిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** 75వ రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు చంద్రగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో "రాజ్యాంగ దినోత్సవం"ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 : 30 నిమిషాల వరకు రాష్ట్ర విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల చేత నిర్వహించినటువంటి మాక్ అసెంబ్లీ ని వీక్షింప చేయడం జరిగినది. చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారులు లలిత కుమారి, కే భాస్కర్ బాబు స్థానిక శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు జరిగిన మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .మొదటగా విద్యార్థులచే "రాజ్యాంగ ప్రవేశిక" ను ప్రతిజ్ఞ రూపంలో చేయించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు రాజకీయాల పట్ల విద్యార్థి దశ నుంచే ఆసక్తిని పెంపొందించాలన్నారు. అదేవిధంగా దేశం గర్వించదగ్గ ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు . స్వేచ్ఛ ,సమానత్వం,సౌభ్రాతృత్వం,హక్కు మనకు రాజ్యాంగం కల్పించిందని, అటువంటి మహోన్నత ఘనత కలిగిన అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం ప్రపంచంలోనే మన భారతదేశం సొంతమైందని వారు చెప్పారు , దానికి ప్రతి భారతీయుడు గొప్పగా గర్వపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి గారు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## అంబేడ్కర్ లా కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** అంబేడ్కర్ గ్లోబల్ లా కళాశాలల్లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పలు రకాల క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభచూపిన విద్యార్థులకు జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులను ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ తన అనుచరులతో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం గురించి వివరించారు. ఎమ్మెల్యే తో పాటు వెదురుకుప్పం మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, దేవళం పేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ గుణశేఖర్ తదితరులున్నారు.

## ప్రెస్క్లబ్ను ప్రారంభించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట ప్రెస్ క్లబ్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుపతి తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి. బుధవారం రేణిగుంట పట్టణంలో ఎన్టీఆర్ కూడలి వద్ద ప్రారంభించిన ఈ కార్యక్రమానికి రేణిగుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి రాయల్ కందుకూరు, యూనియన్ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం ట్రెజరర్ వినోద్ కుమార్ పలువురు మీడియా మిత్రులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వల చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల సేవను చైర్మన్ ప్రశంసించారు. రేణిగుంట పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, శానిటేషన్, తుడా నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి దివాకర్ రెడ్డి మీడియాతో చర్చించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి మీడియా కీలక భూమిక పోషిస్తుందని, బాధ్యతతో పనిచేసే జర్నలిస్టులు సమాజానికి అమూల్యమైన సేవలు అందిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## దేశంలో న్యాయవ్యవస్థ ఒక ప్రధాన స్థంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** వ్యక్తిగత స్వాతంత్ర్యాలు, రాజ్యాంగ సిద్ధాంతాలను రక్షించే రక్షణ కవచంల పనిచేస్తున్న భారత న్యాయవ్యవస్థ న్యాయం ఒక ప్రధాన స్థంభంగా కొనసాగుతోందని డైరీ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి గంగరాజు తెలిపారు. ఎస్వీ పశువైద్య కళాశాల, డైరీ టెక్నాలజీ ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి గంగరాజు, అధ్యాపకులు సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆయన మాట్లాడుతూ భారత న్యాయవ్యవస్థ రాజ్యాంగాన్ని రక్షించడం, శాంతి, నియమాన్ని నిలిపి ఉంచడం, దేశంలోని ప్రజల హక్కులను పరిరక్షించడంలో అనివార్యంన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు న్యాయ చట్టాలను వివరించారు.ఈ కార్యక్రమంలో డైరీ టెక్నాలజీ కళాశాల కు చెందిన అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు బీఆర్.అంబేడ్కర్.. మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** సమ సమాజ నిర్మాణాన్ని కాంక్షిస్తూ అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సమ న్యాయం కల్పిస్తూ అద్భుత రీతిలో భారత రాజ్యాంగాన్ని అందించి ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిరస్మరణీయులుగా నిలిచా రని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఎస్వీయూ సెనేట్ మెంబర్, దళిత సీనియర్ నేత మల్లారపు మధు ఆధ్వర్యంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి స్వగృహం వద్ద బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ డాక్టర్ గురుమూర్తి అతిథులుగా హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అందరికీ స్వీట్లు పంచిపెట్టా రు. ఈ సమావేశంలో గిరిజన నేత బి.మునీంద్ర నాయక్, నాగేంద్ర, డాక్టర్ మస్తానమ్మ, హేమచంద్రారెడ్డి, హరీష్, నాగయ్య పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్ వి యు కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగం ప్రాముఖ్యత, దాని విలువలైన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌహార్దం గురించి విద్యార్థులకు ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.జి.వి.రమేష్ బాబు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ అధికారి డా.దామోదరం పాల్గొని భారత రాజ్యాంగం భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై చూపిన ప్రభావాన్ని వివరించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.శ్రీనివాస నాయక్, డా.శ్రీనివాస రెడ్డి పాల్గొని భారత రాజ్యాంగ సూత్రాలను పాటిస్తూ బాధ్యతగల పౌరులుగా ఉండేందుకు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

# రాజ్యాంగం పట్ల అవగాహన అవసరం.. / -ఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఏపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతిలోని ఏపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. సమాజంలో ప్రజలందరికీ సమానంగా సామాజిక, విద్య, ఆర్థిక పురోభివృద్ధికి అవకాశాన్ని కల్పించడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగ రూపకల్పన జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్ డి) కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె.రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పి.హెచ్. జానకిరామ్, జె.రమణాదేవి,ఎన్.శోభా వాలెంటీనా,పి.సురేంద్ర నాయుడు,ఎం. మురళి కుమార్,ఎం.ఉమాపతి,చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.జనార్థన నాయుడు,జనరల్ మేనేజర్లు కృష్ణారెడ్డి,రామచంద్ర రావు,విజయన్, చక్రపాణి, జగదీష్,భాస్కర్ రెడ్డి, సురేంద్రరావు, శ్రీకాంత్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు,సుబ్బారావు, వెంకటరాజు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలను పాటించాలి



**తిరువతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** న్యాయ విద్యార్థినిలు రాజ్యాంగ విలువలను పాటిస్తూ న్యాయ వ్యవస్థకు కృషి చేయాలని. మహిళా వర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.ఉమ పిలుపునిచ్చారు. మహిళా వర్సిటీ లీగల్ సేల్ సపోర్ట్ సెంటర్, న్యాయశాఖ విభాగం ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జ్ ఎం.గురునాథ్ ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా కోర్టులో రాజ్యాంగపరమైన అంశాలను అమలు చేస్తూ దాని ద్వారా కలిగిన అనుభవాలను వివరించారు. అలాగే పదవ అదనపు జిల్లా జడ్జ్ రామచంద్రుడు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు ప్రతి మనిషికి తెలిసి ఉండాలని దిశా నిర్దేశం చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.రజనీ మాట్లాడు తూ రాజ్యాం గంలో పేర్కొనబడిన బాధ్యత లను ప్రతి ఒక్కరూ తమ జీవిత మార్గంగా మార్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా హమారా సంవిధాన్-హమారా సమ్మాన్ నినాదంతో ర్యాలీ చేపట్టారు. అనంతరం న్యాయవిభాగంలో అనేక పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థినీలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయశాఖ విభాగాధిపతి ఆచార్య టి.సీతా కుమారి పీ.ఎం.ఉష కోఆర్డినేటర్ ఆచార్య సి.వాణి న్యాయ విభాగపు విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# క్రీడాస్థలం అభివృద్ధి చేస్తాను: పొన్న యుగంధర్



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్)** డీ.ఎం.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా స్థలం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ద్వారా జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నిధులు సమకూర్చి అభివృద్ధి చేస్తానని రాష్ట్ర మాల వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్ పేర్కొన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవ సమావే శానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. గ్రామస్థులు ఎలుమలై,చంద్ర శేఖర్, దివాకర్, శివరాజు,విజయ్,రూపేష్ మరియు పాఠశాల కమిటీ చైర్మన్ త్యాగరాజు క్రీడా స్థలం అభివృద్ధి చేయాలని విన్న వించారు.వెంటనే స్పందించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. డీ.ఎం.పురం పాఠశాల నుండి 10మంది విద్యార్థులను ఎస్.జీ.ఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపికవ్వడం పట్ల పీ.డీ కిషోర్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఆటస్థలం అభివృద్ధికోసం పంచా యితీ నిధులు మళ్లింపు గురించి పంచాయితీ సెక్రటరీ గోపీని పిలిపిం చుకుని మాట్లాడారు. 10లక్షలకు పైగా వెచ్చించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ఎం.ఈ. ఓ విజయ కుమార్, హెచ్.ఎం నాదముని రెడ్డి,పీ.డీ కిషోర్ కుమార్,ఉపాధ్యాయులు రవి, బొజ్జా రాము, హరి, రాములు, సుమతి, మాలతి, సరస్వతి, రంజిత్ కుమార్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం దేశానికి మార్గదర్శి- విద్యార్థులకు స్ఫూర్తి



**కార్వేటినగరం, (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవం ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు రాజనీతి శాస్త్ర విభాగము సంయుక్త ఆధ్వర్యంలో బుధవార ము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగము ప్రతి భారతీయుడికి సమానత్వము, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను అందించిందని విద్యార్థులు ఈ విలువలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ధనం జయ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం యువతలో ప్రజాస్వామ్య భావజాలాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు మరియు అధ్యాపకులు అందరి చేత భారత రాజ్యాంగ పీఠికను డిజిటల్ రూపంలో చదివించి డిజిటల్ సర్టిఫికెట్లను అందించారు. విద్యార్థులందరికీ భారత రాజ్యాంగం మీద క్విజ్ నిర్వహించారు. రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ఎస్ కార్తీక్ విద్యార్థులు మరియు అధ్యాపకులు అందరి చేత సామూహికంగా భారత రాజ్యాంగ పీఠికను చదివించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిఎన్ లత, సుబ్బారావు, హరిబాబు, బాబు, సరిత, అన్బలగన్ మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నారాయణ గౌడ్‌కు పూలే అంబేద్కర్ అవార్డు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఢిల్లీలోని ఏపీ భవనంలో అంబేద్కర్ పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ విద్యార్థులకు సమాజానికి చేసిన సేవలను గుర్తించి ఫౌండేషన్ చైర్మన్ మాజీ మంత్రి పరసారత్నం, డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ న్యాయ కళాశాల అధినేత తిప్పారెడ్డి నారాయణ గౌడ్ కు పూలే అంబేద్కర్ అవార్డు అందజేసి ఘనంగా సన్మానించారు. నారాయణ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తులో సమాజానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని విద్యారంగ సమస్యల మీద పోరాటం చేస్తానని, అవార్డుతో సత్కరించిన నిర్వాహకులకు, ఎన్ఎస్ఎఫ్ ఫౌండర్ నగేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పిల్లలకు వెట్టి చాకిరి నుండి విముక్తి కలిగించిన తాసిల్దార్



**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట మండలం గురవరాజు పల్లి ఎస్టి కాలనీకి చెందిన ముగ్గురు పిల్లలకు వెట్టి చాకిరి నుండి విముక్తి కలిగించిన రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి. స్థానికంగా ఉన్న అంబేద్కర్ కాలనీకి చెందిన లోకేష్ అనే వ్యక్తి తమ వద్ద బాతుల పెంపకం పేరుతో వెంకటాద్రి (13సం), మహేష్ (8.సం), మరియు చెంచు కృష్ణ (7సం ) ముగ్గురు పిల్లలను వారి తల్లితండ్రులతో ప్రామిసరీ బాండ్లు రాయించి, వారితో వెట్టి చేయిస్తున్నారని సమాచారం రావడంతో ప్రదేశాన్ని సందర్శించి వారికి విముక్తి కలిగించారు. అనంతరం, ఆ ముగ్గురు పిల్లలను నూతన బట్టలు తీసిచ్చి స్థానికంగా ఉన్న గురుకుల పాఠశాలలో పిల్లలను చేర్పించారు. ఈ ఘటనకు పాల్పడిన లోకేష్ అనే వ్యక్తిపై పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేసిన తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి. వీరితో పాటు ఆర్.ఐ జై కృష్ణ పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి : సిఐటియు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ మాట్లాడు తూ రాజ్యాంగానికి కోతలు విధిస్తూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమకు పార్లమెంట్లో ఉన్న మంది బలంతో స్వతంత్ర పూర్వం నుండి సాధించుకున్న కార్మిక చట్టాలను పక్కనపెట్టి కేవలం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికుల కడుపు కొట్టడం అన్యాయం అన్నారు.ఈ లేబర్ కోడ్లను బిజెపి అనుబంధ సంస్థలతో సహ కేంద్ర కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నాయి. కానీ బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాత్రం లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు మేలు జరుగుతోందనే.బిజెపి ప్రభుత్వం నిరంకుశ విధానాలతో కార్మికుల పై గుది బండలాంటి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి వారి హక్కులను కాల రాయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తపరిచారు.అలాగే ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల పై రద్దు చేసిన నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేయదం విరమించు కోవాలన్నారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజుల పని దినాన్ని కల్పించి 600 రూపాయల రోజువారి కూలిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.జాతీయ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు దేశాండి అరుణాచలం యువజన సంఘం నాయకుడు మురళి,మునస్వామి తిరుమలరెడ్డి యేసయ్య కిష్టయ్య సుశీలమ్మ,కొల్లాపిరి,శేఖర్ మరియు పలు ప్రజా సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# పెద్దపంజాణిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండల మాల మహానాడు ఆధ్వర్యాన పెద్దపంజాణిలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల మహానాడు అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో పెద్దపంజాణి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని రచించి 1949 నవంబర్ 26వ తేదీన అర్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి తాహసిల్దార్ హనుమంతు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మంజునాథ్,జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసనంపల్లి శివయ్య, యూత్ లీడర్ వెంకటేష్, గంగులప్ప, రంగప్ప, సుబ్రహ్మణ్యం, గుండ్లపల్లి మంజునాథ్, కార్తేయ, రేణుగోపాల్,రంగప్ప జయప్ప, వెంకటరమణ, బట్టం దొడ్డి రామచంద్ర, లక్ష్మమ్మ, రెడ్డమ్మ , బెరపల్లి జయరాం తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందాలి

## ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ వి.రాజ్ కుమార్






**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి పౌరునికి అందాలన్నదే రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయమని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ వి.రాజ్ కుమార్ తెలిపారు. దేశ పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికీ ప్రముఖులు భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.బుధవారం ఉదయం భారత రాజ్యాంగ నిర్మాణ దినోత్సవం సందర్భంగా చిత్తూరు దర్గా సర్కిల్లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ వి.రాజ్ కుమార్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గ నిర్దేశనంలో అందించిన రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందాలనే సంకల్పము న్నారు. 1949 నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగాన్ని ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంతో భారతదేశం ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పెరుగంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత ప్రజావేదిక స్టేట్ ప్రెసిడెంట్ కుమ్మిట ధనంజ రావు, తోట గోవిందం, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ రాబర్ట్ ధనరాజ్, కురుక్షేత్రం ఎడిటర్ హరిప్రసాద్, ఎస్సీ ఎస్టీ మెంబర్లు చిట్టిబాబు, చంగల్ రాయులు, కరుణాకరన్, మణిరాజ్ ప్రసాద్ రమేష్ భారతి పుష్పమాలత, చిట్టిబాబు రాజామాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ముఖంలో సంతోషం చూడడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### రసాయన రహిత వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట

**చిత్తూరు బ్యూరో మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అధిక శాతం వ్యవసాయ రంగం జీవనోపాధిని అందిస్తున్న రంగంగా పేరొందింది. అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకంతో అన్నం పెట్టే ప్రతి రైతు ముఖంలో సంతోషం చూడడమే లక్ష్యంతో వ్యవసాయ రంగంలో రైతును రాజును చేయాలన్న ధృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తుంది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరమునకు రూ.20 వేలు (ఇందులో కేంద్రం ఇచ్చే 6వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించడం కోసం 'అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం అమలు చేయనుంది. చిత్తూరు జిల్లాలో ఇప్పటి వరకు రెండు విడతలలో సుమారు 273 కోట్ల రూపాయలు 2,05,753 మంది రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగింది. రసాయన ఎరువుల వినియోగం పెరగడంతో భూసారం తగ్గిపోతుందని, రైతు ఖర్చులు పెరగడం వంటి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించేందుకు కృషి చేస్తోంది. సహజ పద్ధతులతో సాగుచేసే ప్రకృతి వ్యవసాయం, రైతుకు లాభంతో పాటుగా పర్యావరణానికి రక్షణ ఇస్తుంది. ఈ విధానం ద్వారా అందే ఆహార పదార్థాలను తినడం ద్వారా ఆహార భద్రతను మెరుగుపరచడంలో కృషి చేస్తుంది. రసాయన రహిత విధానంలో దేశీయ విత్తనాల వినియోగం, దుక్కిలేని సాగు, ప్రకృతి ఆధారిత జీవ ఉత్ప్రేరకాలు వంటి సూత్రాలను ప్రోత్సహిస్తోంది. గుడిపాల మండలం, కిలారివారి పల్లి గ్రామానికి చెందిన టి. విజయనాయుడు తనకు 5 ఎకరాల 4 సెంట్లు భూమి కలదని, బిందు సేద్యానికి ధరఖాస్తు చేసుకున్న 10 రోజులకే రాయితీతో కూడిన యూనిట్లను ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందించిందని, తనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందే అన్నదాత సుఖీభవ–పిఎం కిసాన్ పథకం ద్వారా సంవత్సరానికి రూ.20,000 ప్రభుత్వం అందించనుందని, ఇప్పటి వరకు రెండు విడతాలలో మొత్తం రూ.14,000 నేరుగా తన ఖాతాలో జమ అయ్యిందని, తద్వారా పంటలు సాగు చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని, తన భూమిలో మామిడి, వేరుశెనగ, కంది, అలసందతో పాటుగా అంటారా పంటగా పశు గ్రాసంను పండిస్తున్నానని తెలిపారు. తనకు ఇద్దరు పిల్లలు కలరని, వ్యవసాయం చేస్తూ వారికి చదువును అందిస్తున్నానని, తనకు పాడి పశువులు వున్నాయని, పశువులకు రసాయన రహిత పద్దతిలో సాగు చేసిన పశుగ్రాసం మేతగా అందిస్తున్నానని, తద్వారా పశువులు ఆరోగ్యంగా ఉండడంతో పాటుగా పాలను అధిక మోతాదులో ఇస్తున్నాయని రైతు నష్టపోకుండా రైతు శ్రేయస్సుకై శ్రమిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



# చిత్తూరు అభివృద్ధికి అందరూ సహకరించాలి

### రహదారులు బాగుంటేనే నగరం అభివృద్ధి చెందుతుంది... ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

### జిల్లా కలెక్టరుతో కలిసి రోడ్ల విస్తరణకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు అభివృద్ధికి అందరూ సహకరించాలని, రహదారులు బాగుంటేనే నగరం అభివృద్ధి చెందుతుందని, అందమైన చిత్తూరు కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. కలెక్టర్ సుమిత్ కుమార్, డీసీసీబీ చైర్మన్ అమాస రాజశేఖరరెడ్డి, మేయర్ ఎస్.అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత తదితరులతో కలిసి నగరంలోని కొంగారెడ్డిపల్లి, పలమనేరు రోడ్ల విస్తరణ పనులకు భూమి పూజ చేశారు. ఉదయం కొంగారెడ్డిపల్లిలో డీసీసీబీ బ్యాంకు ప్రహరీ నిర్మాణానికి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణ కోసం అడిగిన వెంటనే బ్యాంకు స్థలాన్ని కొంత ఇవ్వడమే కాకుండా, ప్రహరీని లోపల వైపు సొంత నిధులతో నిర్మించుకునేందుకు అంగీకరించిన డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే మంచి స్ఫూర్తితో మిగిలిన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, యాజమాన్యాలు రోడ్ల విస్తరణకు సహకరించాలని కోరారు. రోడ్లు విస్తారంగా ఉంటే నగరం అభివృద్ధి చెందుతుందని, నగరం అభివృద్ధి చెందితే ప్రజలు అభివృద్ధి చెందుతారని ఎమ్మెల్యే చెప్పారు. మధ్యాహ్నం పలమనేరు రోడ్డు విస్తరణ పనులను పశు వైద్యశాల ఆవరణం, పోలీసు స్టేషన్ వద్ద, కన్నన్ కళాశాల ఆవరణంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి పూజలు చేసి పనులు ప్రారంభించారు. దర్గా సర్కిల్ నుంచి ఇరువారం వరకు మాస్టర్ ప్లాన్ ప్రకారం వంద అడుగుల రోడ్డు విస్తరించి అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఏసీపీ నాగేంద్ర, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా పరిశీలకులు సునీల్ కుమార్, నాయకులు సురేంద్ర కుమార్, కాజూరు బాలాజీ, అట్లూరి శ్రీనివాసులు, అనురాధ, నగర అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, ఉపాధ్యక్షులు వరలక్ష్మీ, మహిళా విభాగం సభ్యులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# సంస్థాగత నిర్మాణంలో కార్యకర్తలే బలం

### అబ్జర్వర్ రవి నాయుడు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఈడిగ పల్లె నందు భీమనేని ఫంక్షన్ హాల్, పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లాలో బుధవారం ఏర్పాటు చేసిన మండల కమిటీ, పట్టణ కమిటీ ఎన్నిక కార్యక్రమంలో అబ్జర్వర్‌గా రవినాయుడు, జోనల్ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ అమర్నాథ్ రెడ్డి పుంగనూరు పట్టణ అబ్జర్వర్ మహేష్ యాదవ్‌లు పాల్గొన్నారు. రవినాయుడు విలేకరులతో మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణం వేదికగా తెలుగుదేశం పార్టీకి మొట్టమొదటి నుండి కార్యకర్తలే బలం అని 45 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వేసుకుంటున్న కమిటీలలో భాగంగానే పుంగనూరు నియోజకవర్గ కమిటీలు ప్రతి పంచాయతీకి, ప్రతి డివిజన్‌కి, క్లస్టర్‌కు, మండల అధ్యక్షులు కార్యవర్గ అనుబంధ కమిటీలు ఎన్నిక ప్రక్రియ కొనసాగుతున్నదని దానిలో భాగంగానే ఈరోజు పుంగనూరు మండల, పట్టణ అబ్జర్వర్లుగా ఇక్కడికి రావడం జరిగిందని నాయకులకు, కార్యకర్తలకు ఏకాభిప్రాయంతో కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ పుంగునూరుపై ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేటట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి జోనల్ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డిలు సమస్యలను పరిష్కరిస్తారని అలా సమస్యలు పరిష్కారం కాకపోతే నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాధవరెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు సి.వి.రెడ్డి, శ్రీకాంత్, పోలీస్ గిరి, ఏఎంసీ చైర్మన్‌సమితి యాదవ్, విశ్రాంత డిఎస్పి సుకుమార్‌బాబు, దినేష్, మధుసూదన్ రాయల్, మోహన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, దేశాధి ప్రకాష్, ఇబ్రహీం పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# తిరుపతి రూరల్ అరుణమ్మ కాలనీలో చోరి

### 24 గ్రాముల బంగారు ఆభరణాలు, 300 గ్రాముల వెండి అపహరణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిరూరల్ మండలం అరుణమ్మ కాలనీలో నివాసముంటున్న రాణెమ్మ రెడ్డప్పఆచారి దంపతులు చెన్నైలో ఉంటున్న చిన్న కుమారుడి ఇంటికి వెళుతూ పక్కనే ఉన్న చెల్లెలు సుజాత కుమారుడు హర్షవర్ధన్ చేతికి తాళాలు అప్పగించి ఈ నెల 23న ఆదివారం చెన్నైకు వెళ్ళారు. బుధవారం ఉదయం ఇంటి వద్దకు చేరుకొన్న సుజాత ఆమె కుమారుడు హర్షవర్ధన్. ఇంటి తలుపులు తెరచి ఉండడంతో రేణిగుంట జిఎం స్ట్రీట్లో ఉంటున్న రాణేమ్మ పెద్దకుమారుడు మురళికి తెలపడంతో మురళి పోలీసులకు సమాచారం అందించి ఇంటిలో బంగారం, వెండి నగలు పోయినట్లు గుర్తించి ఫిర్యాదు. ఫిర్యాదు మేరకు తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పిఎస్ఐ హరీష తెలిపారు.



# భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీక

### ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీక అని, రాజ్యాంగం నిబంధలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని తిరుపతి జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కమిషనర్ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న మన రాజ్యాంగాన్ని ఆమోదించినందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. భారత రాజ్యాంగం మనకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అందిస్తోందన్నారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసీపీ మూర్తి, మధు, మేనేజర్ హసిమ్, డిఈలు మహేష్, లలిత, మధు, వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.



# రాజ్యాంగం 146 కోట్ల భారతీయుల ఆత్మ : ఎమ్మెల్యే



**చిత్తూరు బ్యూరో మేజర్‌న్యూస్:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశాన్ని ఒక తాటిపై నడిపిన ఘనత భారత రాజ్యాంగానికే దక్కుతుందని చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నగరంలోని స్థానిక దర్గా కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి భారీ గజమాలను సమర్పించి రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్‌కు జోహార్లు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో అనేక ప్రాంతాలలో రాజ్యాంగ నిర్మాణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం గ్రంథం కాదని, 146 కోట్ల భారతీయుల ఆత్మ అని ఆయన ఉద్ఘాటించారు. ఇది భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనమని తెలిపారు.1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించడం ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు దక్కాయని గుర్తుచేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను అనుభవించే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను గుర్తించి వ్యవహరించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకోసం, సమ సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ఆయన కన్న కలలను నిజం చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి చెల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ అముద, చూడ చైర్‌పర్సన్ కటారి హేమలత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాజూరు బాలాజీ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేష్ చౌదరి, పచ్చప్ప, తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు కార్యదర్శి బెల్లం సతీష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, 32వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హేమావతి,టిడిపి మహిళ పట్టణ ఉపాధ్యక్షురాలు కోలా మాధవి, మాజీ కార్పొరేటర్లు ప్రమీల ఆనంద్, కమలప్రసాద్ (కంద) మాజీ కార్పొరేటర్ చిత్తూర్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు కోలా కిరణ్ కుమార్, శివకుమార్ టీడీపీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# వెలంపాడు టైల్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు, కార్మికులు మృతి





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వెలంపాడు టైల్స్ ఫ్యాక్టరీలో గ్యాస్ లీఫ్ కావడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. మరి కొంతమంది కార్మికులు గాయపడ్డారు, కార్మికులను వెంకటగిరి ఆసుపత్రికి యాజమాన్యం తరలించారు. చనిపోయిన కార్మికులు, గాయపడ్డ కార్మికులు వలస కూలీలు ఉన్నారు. సోమె నీ టైల్స్ ఫ్యాక్టరీలో మృతి చెందిన కార్మికులు చీరాలకు చెందిన గుంటిపాటి పోతురాజు 30 సంవత్సరాలు ఒడిస్సాకు చెందిన వలస కూలి పాండే 32 సంవత్సరాలుగా గుర్తించారు. టైల్స్ ఫ్యాక్టరీలోగ్యాస్ బాయిలర్ ఒక్కసారిగా పేలడంతో దుర్ఘటన జరిగింది, ప్రమాద స్థలానికిమీడియాను రానివ్వకుండా ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రయత్నాలు ప్రారంభించారు. సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి మండలం పోలీసులు సహాయక చర్యలు నిమగ్నం. గాయపడిన కూలీలను 108 వాహనంలో వేంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి సిపిఐ డిమాండ్**

శ్రీకాళహస్తి మండలం వేలంపాడు సోమని టైల్స్ ఫ్యాక్టరీలో గ్యాస్ పేలడం వల్ల ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులు కుటుంబాలకు 25 లక్షలు రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి అని సిపిఐ నాయకులు గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల మరణించిన పోతురాజు పాండే కుటుంబాలకు అండగా నిలబడాలి అని తెలిపారు. శ్రీకాళహస్తి మండలం వేలంపాడు సోమని టైల్స్ ఫ్యాక్టరీలో గ్యాస్ పేరడం వల్ల ఇద్దరు కార్మికులు చీరాలకు చెందిన పోతురాజు ఒరిస్సా కు చెందిన పాండే ఇద్దరు కార్మికులు మరణించడం జరిగింది. కార్మికులు కుటుంబాలకు ఫ్యాక్టరీ యాజమాన్యం కుటుంబానికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. టైల్స్ ఫ్యాక్టరీలా కార్మికులకు ఫ్యాక్టరీ యాజమాన్యం సేఫ్టీ మెజర్మెంట్స్ వాడటం లేదని ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులకు రక్షణ సౌకర్యాలు కల్పించలేదని కార్మికులకు రక్షణ చర్యలలో భాగంగా బూట్లు హెల్మెట్ జాకెట్స్ సరఫరా చేయలేదని, గ్యాస్ లీకేజీ అయి ఒక్కసారిగా మంటలు రావడంతో చనిపోయిన కార్మిక కుటుంబాలు రోడ్లు పాలు అయ్యాయని మిగిలిన క్షతగాత్రులను వెంకటగిరి ఆసుపత్రిలో చేర్పించడం సరైనది కాదని వారిని వెంటనే చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఫ్యాక్టరీ ముందు కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని తెలిపారు. ఫ్యాక్టరీ యాజమాన్యం సేఫ్టీ మెజర్మెంట్స్ వాడాలని కార్మికులకు రక్షణ కల్పించాలని కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్‌లు ప్రారంభం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఐస్ క్రీమ్ ప్రియులకు మరింత చేరువ అయ్యేందుకు అరుణ్ ఐస్డోనట్‌లను మార్కెట్లోకి విడుదల చేసిందని ఆ కంపెనీ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. తిరుపతిలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను తెలిపారు. ఈ సీజన్‌లో అరుణ్ ఐస్‌క్రీమ్స్,, నిజమైన పాలు, క్రీమ్‌తో తయారు చేసిన ఐస్‌క్రీంల శ్రేణికి పేరుగాంచిన కాసాటా స్లైస్, ఐకోన్, ఐబార్, స్పైరల్, బైట్స్, బాల్ ఐస్‌క్రీం, ఐస్‌క్రీం శాండ్‌విచ్ మరియు పుషప్ కాటన్ క్యాండీ వంటి ఐకానిక్ ఉత్పత్తులతో పాటు, దాని ప్రియమైన విందుల శ్రేణికి కొత్త చేరికగా అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్స్ను పరిచయం చేసిందన్నారు. ఈ తాజా ఐస్‌క్రీమ్‌ల ప్రపంచానికి ఉత్సాహ భరితమైన కొత్త మలుపును అందిస్తోందని, రిఫ్రెష్‌గా, ఉల్లాసభరితంగా, పూర్తిగా ఆస్వాదించ దగినదాన్ని కోరుకునే వినియోగదారులను ఆకర్షించేందుకు రూపొందించడం అయినదని పేర్కొన్నారు. ఈ చిన్న బైట్–సైజు ఆనందం సరదా మరియు రుచికరమైన అనుభూతిని కలిపి అందిస్తుంది. ఈ బ్రాండ్ తరతరాల కుటుంబాలను సంతోషపరచడంలో యువ ప్రేక్షకులతో లోతుగా కనెక్ట్ అవ్వడంలో నిబద్ధతగా కొనసాగుతోందని తెలిపారు. కీలక ప్రాంతాల్లో నిర్వహించిన మార్కెట్ ట్రయల్స్‌లో వినియోగదారుల నుంచి సానుకూల స్పందన లభించిందన్నారు. సరైన మోతాదులో కలపబడి తయారుచేయబడిన, ఆకట్టుకునే రుచిగా గొప్ప ఆనందాన్ని ఇచ్చే అరుణ్ ఐస్ క్రీమ్ డోనట్ ఎప్పుడైనా తినదగిన పరిపూర్ణ ట్రీట్ ం పార్టీలు, కుటుంబ సమావేశాలు లేదా వారాంతపు కోరికలను సరదాగా, కొత్త రూపంలో తీర్చడానికి ఉత్తమమైనదని ప్రసాద్ తెలిపారు.




# వైఎస్సార్‌సీపీ నేతపై టీడీపీ కార్యకర్త దాడి

**రుయా ఆసుపత్రిలో చికిత్స**

**ఏర్పేడు మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, కోబాక గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేత గాలి గుణశేఖర్ నాయుడుపై టీడీపీ కార్యకర్త సుదర్శన్ నాయుడు బైకుతో ఢీకొట్టి, అనంతరం దాడి చేశారు. ఈ దాడిలో గాలి గుణశేఖర్ నాయుడుకు తీవ్ర గాయాలయ్యాయి.మెరుగైన చికిత్స నిమిత్తం ఆయనను వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గుణశేఖర్ నాయుడు ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు.?ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుణశేఖర్ నాయుడును మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బియ్యపు అత్త సామాను అనసూయమ్మ, పరామర్శించారు. వారు దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని పేర్కొంటూ దాడి చేసిన సుదర్శన్ నాయుడుపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, సర్పంచ్‌లు చెంగల్ రాయులు, కొండయ్య, పార్టీ నేతలు కేశవులు రెడ్డి, ప్రభు, మదన్ పాల్గొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాణిపాకంఆలయ పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం

**ఏకగ్రీవంగా ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్‌గా సురేంద్ర నాయుడు ఎంపిక**

**ఐరాల, మేజర్‌న్యూస్:** పవిత్ర పుణ్య క్షేత్రమైన కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ నూతన పాలక మండలి సభ్యులు బుధవారం ఉదయం 11గంటలకు ఆలయ పరిపాలన భవనంనందు సమావేశ మందిరంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ అధ్యక్షతన ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలోపుతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం బొమ్మసముద్రం గ్రామానికి చెందిన సురేంద్ర నాయుడు (మణినాయుడు) ఐరాల మండలం మొరం పల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి, (టిడిపి), ఐరాల మండలం కాళేపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ సుబ్రమణ్యం రెడ్డి (భారత జనతాపార్టీ), ఖాధి సుధాకర్ రెడ్డి, (టిడిపి),కొత్తపల్లి శివప్రసాద్, (జనసేనాపార్టీ), పుట్ల నాగరాజు నాయుడు,(టిడిపి), కుప్పం నియోజకవర్గానికిచెందిన డాక్టర్ బివినరేష్ (జనసేనా పార్టీ), వసంత (టిడిపి) పరిమి చంద్రకళ తాడిపత్రి (టిడిపి),గంగాధర నెల్లూరు నియోజక వర్గానికి చెందిన కెవిస్ అనుసయమ్మ (టిడిపి), రాజంపేట నియోజకవరం దేవరకొండకు చెందిన సంధ్యారాణి, ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన గుంటుపల్లి సునీత, (టిడిపి) కర్నూలు నియోజకవర్గానికి చెందిన టివి.రాజ్యలక్ష్మి (టిడిపి) తెలంగాణాకు చెందిన శ్రీపతి సతీష్,(టిడిపి), మాడుగుల నియోజకవర్గం నుంచి పి.పద్మలత కనకరాజు, (టిడిపి), పీలేరు నియోజక వర్గానికి చెందిన వి శ్రీ వాణి వంటి పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆలయ నూతన పాలక మండలి సభ్యులు కలసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఐరాల మండలం బొమ్మసముద్రం గ్రామానికి చెందిన సురేంద్ర నాయుడు మణినాయుడు, తరువాత పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరీ మురళీమోహన్ చేతులు మీదగా సాలవలు కప్పి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అందురు దైవ సన్నిధిలో భక్తులకు సేవకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాణిపాకం ఆలయ నూతన పాలకమండలి ఛైర్మెన్ సురేంద్ర నాయుడు మణినాయుడు, ఎఈఓ రవీంద్ర బాబు, ప్రసాద్, ఆలయప్రధాన అర్చకులు ఎన్. సోమశేఖర్ ,సహాయ అర్చకులు బాలసుబ్రమణ్యం, శ్రీనివాస ఆచార్యులు, ఐరాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ హరిబాబు నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ జీవనవిధాన మార్గదర్శి రాజ్యాంగం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** దేశ ప్రజల శ్వాస, భారతీయ జీవనవిధాన మార్గదర్శి భారతరాజ్యాంగమని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కడియం వెంకట నారాయణరావు అన్నారు. సంస్కృత వర్సిటీ పరిపాలన భవనంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ ఉద్యోగులచే చేయించారు. రాజ్యాంగ పీఠికను చదువగా ఉద్యోగులందరూ ఆ పీఠికను చేతబూని ప్రతిన చేశారు. అనంతరం అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత శుక్ల మాట్లాడుతూ భారతదేశానికి దిక్సూచి భారతరాజ్యాంగమని, అటువంటి నవభారత రాజ్యాంగాన్ని నిర్మించిన భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ను స్మరిస్తూ ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం డా.సుధాంశు శేఖర్, ఇన్చార్జి ఫినాన్స్ ఆఫీసర్ ప్రొ.రాధాగోవింధ త్రిపాఠి, ప్రొ.పి.వెంకటరావు, ప్రొ.కృష్ణేశ్వర ఝా, ప్రొ.సి.రంగనాథన్, ప్రొ.జె.జి.చక్రవర్తి, విభిన్న విభాగాల విభాగాధ్యక్షులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మాక్ అసెంబ్లీలో జిల్లా విద్యార్థుల హల్ చల్

**సమస్యలపై గళమెత్తుతూ అబ్బుర పరిచిన చిన్నారులు**

**మంత్రుల హెూదాలో ఆకట్టుకున్న జిల్లా విద్యార్థులు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలోని



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ దద్దరిల్లింది. రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో పాఠశాల విద్యార్థులతో అమరావతి లో ఏర్పాటు చేసిన మాక్ అసెంబ్లీలో తిరుపతి జిల్లా విద్యార్థులు హల్ చల్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఎంతో



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి జిల్లా నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందులో గూడూరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నుంచి సాగర్ కుమార్ వ్యవసాయా శాఖా మంత్రిగా వ్యవహరించగా, తిరుచానూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని చిన్మయిశ్రీ మానవ వనరుల శాఖా మంత్రిగా మాక్ అసెంబ్లీలో హల్ చెల్ చేస్తూ ప్రత్యర్థుల ప్రశ్నలకు తమదైన శైలిలో సమాధాలు ఇవ్వడం వీక్షకులను, రాజకీయ నేతలను అబ్బుర పరిచింది. సైదాపురంకు చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వెంకట దినకరన్ మార్షల్ పాత్రలో అలరించారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యతని పలువురన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మండలంలోని బురదగాలిలో స్థానిక పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి ప్రతిజ్ఞ భూనారు. పంచాయితీ పరిధిలోని మోడల్ ప్రైమరీ,నాలుగు ప్రాథమికపాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ఒక్కటై రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యంసి వెంకటయ్య,విజయమ్మ, అంగన్వాడీకార్యకర్త యామిని, ఉదయ కుమార్, వెంకటాద్రి పాల్గొన్నారు.

## లింగాపురంలో రైతన్నా మీకోసం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగాపురం గ్రామ పంచాయతీలో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుజాత పాల్గొన్నారు. రైతులకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు, పాడి రైతులకు ఉపయోగపడే అనేక అంశాలపై అవగాహన కలుగచేసేందుకు వ్యవసాయ శాఖ పశుసంవర్ధక శాఖ సిరికల్చర్ హార్టికల్చర్ సిబ్బంది సహ విఆర్‌ఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అందరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలాజీ, తాహసిల్దార్ హనుమంతు నాయక్, మండల పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ వినీత, లింగాపురం పంచాయతీ సర్పంచ్ రుద్రమూర్తి, కార్యదర్శి సుకుమార్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా షష్టి పూజ

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం చెరువు శుద్ధగుంట సమీపంలో వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో షష్టి సందర్భంగా తిరుపతికి చెందిన గంధం స్వప్న జయచంద్ర రాజు వారి కుమారులు లోహిత్ వర్మ, జెసిత్ వర్మ వారి కుటుంబ సభ్యులుస్వామివారికి అభిషేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్టి పూజలు



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనంపసుపు కొబ్బరినీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్ఫీ, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం ఇంటింటా సర్వే నిర్వహించిన ఏ

**తడ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతన్న మీకోసం సర్వేలో భాగంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తడ మండల వ్యవసాయ అధికారి కిరణ్ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం సర్వేను నిర్వహిస్తున్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులు అందిస్తున్న వివిధ పథకాలను గురించి వ్యవసాయ అధికారి రైతులకు వివరించారు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల్లో గ్రామాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రకృతివ్యవసాయ పద్ధతులు అనుసరించి గోఆదారిత వ్యవసాయం ద్వారా పెట్టుబడులను తగ్గించి అదుపుదిగుబడులను పొందవచ్చునని రబీసీజన్లో వరిలో పురుగుమందులను అధికంగా వాడకుండా పంటలు పండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిఓ మహిజ, వ్యవసాయఅనుబంధశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఆర్‌సి.పురం ఎంపీడీఓగా పులిరాం సింగ్



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఆర్‌సి.పురం ఎంపీడీఓగా పులిరాం సింగ్ బుధవారం ఇన్చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు వద్ద నుంచిఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం వియన్ పాల్యం డిప్యూటీ ఎంపీడీఓగా పనిచేస్తూ ఎంపీడీవోగా పదోన్నత పొందారు. ఈనేపథంలో బదిలీపై రామచంద్రపురం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ఆయనను ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులను కలిసిన పార్టీ మండల అధ్యక్షులు



**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌ను జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్‌తో మర్యాదపూర్వకంగా కలిసిన గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఆరు మండలాల నూతన పార్టీ మండల అధ్యక్షులు ఆయన్ని కలవడం జరిగింది.

## మల్లాం క్షేత్రం.. భక్తజన సంద్రం

### స్కంద షష్టి సందర్భంగా ఆలయానికి పోటెత్తిన భక్తులు

### భక్తిశ్రద్ధలతో పూజలు, అభిషేకాలు,శాంతికళ్యాణం, గ్రామోత్సవం



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** స్కంద షష్టి మహోత్సవం సందర్భంగా చిట్టమూరు మండలంలోని మల్లాంలోని వళ్ళీ,దేవసేనా సమేత స్వయంభువు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ కమిటీ చైర్మెన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుంచి స్వామికి వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, మంగళ హారతులు, శాంతి కళ్యాణం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, సాయంత్రం పల్లకిసేవ, గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. స్వామి వారు స్కంధుని రూపంలో తారకాసురున్ని సంహరించిన స్కంద షష్టి రోజున సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుంటే క్షేమ, స్థైర్య, ధైర్య, అభయ, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయన్న నమ్మకంతో కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, సుదూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. హరోంహర, శరవణభవ నామస్మరణతో సుబ్రహ్మణ్యేశ్వర పుణ్యక్షేత్రం మార్మోగింది. అయ్యప్ప మాలధారులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. సాయంత్రం పల్లకి సేవ, రాత్రి తప్పెట్లు, తాళాలు, మంగళవాయిద్యాలు, బాణాసంచా వేడుకల నడుమ గజ వాహనంపై స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులతో గ్రామోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో మల్లాం స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుణ్యక్షేత్రం సందడిగా మారింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలకు లేకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టగా, క్యూలైన్లో పరిస్థితిని సమీక్షించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ చిన్న బలరామయ్య బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు పాపారెడ్డి వెంకటసుబ్బారెడ్డి, చిల్లకూరు కోదండరామిరెడ్డి,చిల్లకూరు సాయిరెడ్డి, స్వామి సేవకులు భాస్కర్ రెడ్డిలు భక్తులకు వసతుల ఏర్పాట్లలో పాలుపంచుకున్నారు.

## రైతన్న మీకోసంలో చైతన్య రాయల్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ఏతూరు పంచాయతీ మర్రి మాకులపల్లి గ్రామంలో ఆర్‌బికే సిబ్బంది ఏర్పాటుచేసిన రైతన్న మీకోసం కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రోగ్రామ్ కమిటీ కార్యదర్శి , జోనల్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాతసుఖీభవ లబ్ధిదారులతో మాట్లాడుతూ ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ 76వ దినోత్సవ సందర్భంగా పుంగనూరు శాసనసభ్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం.గురుమూర్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పండ్లు, చాక్లెట్లు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా దళిత, గిరిజన నాయకులు మల్లారపు మధు, డాక్టర్ బాణావతి మునీంద్రనాయక్, మస్తానమ్మ, నాగేంద్ర పాల్గొన్నారు.



## గ్రామాల్లో సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపండి : ఎంపీపీ




**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఎంపిపి ఏవిబ్రహ్మానందరెడ్డి అన్నారు బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. శాఖల వారీగా అధికారులు తమ ప్రగతి నివేదికలను సభకు చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతుండటంతో గ్రామాల్లో పారిశుద్ధంపై ప్రత్యక్ష శ్రద్ద వహించాలన్నారు వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు తాగునీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## పద్దతి మార్చుకోకపోతే ఉపేక్షించేది లేదు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిపాలనా భవనంలో కొందరు ఉద్యోగులు విధులకు ఆలస్యంగా రావడం మంచి పద్దతి కాదని, పద్దతి మార్చుకోకపోతే ఉపేక్షించేది లేదని వీసీ టాటా నర్సింగరావు హెచ్చరించారు. బుధవారం ఆయన రెక్టార్ ఆచార్య అప్పారావుతో కలసి ఏడీ బిల్డింగ్లోని పలు విభాగాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోధనేతర సిబ్బంది సమయపాలన పాటించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్సిటీ పురోగతి కోసం ప్రతి ఉద్యోగి శ్రమించాలని అవసరం ఉందని చెప్పారు. ఉద్యోగులకు సానుకూల రీతిలో సేవ చేయాలని ఆయన అధికారులను విభాగ అధిపతులను ఆదేశించారు. ఇలాంటివి కొనసాగితే, యూనివర్సిటీ సర్వీస్ నిబంధనల ప్రకారం కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు. రోజువారీ పనిలో సమగ్రత, క్రమశిక్షణ, సమయపాలన అవసరం అని చెప్పారు.



## ప్రాంగణ ఎంపికలో పలువురికి ఉద్యోగాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్లోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సన్నీ ఒప్పోటెక్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ప్రాంగణఎంపికలో 11మంది విద్యార్థులు రూ. 2.88లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారు. కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ తమ దగ్గర చదివిన ప్రతి విద్యార్థి తమ కోర్సు పూర్తి అయ్యేలోపు ఉద్యోగం పొందటానికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా కళాశాల యాజమాన్యాం, అధ్యాపకులు, సిబ్బంది పనిచేస్తున్నామన్నారు. ఈఎంపికలో కళాశాల సెక్రటరీ మన్నెం రామ సుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర, ప్లేస్మెంట్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సులో వెటర్నరీ విద్యార్థి ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బెంగళూరు వేదికగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఎస్వీ పశువైద్య కళాశాల నస్సర్‌ఖాన్ పరిశోధనకు ప్రథమ బహుమతి లభించింది. ఆవులు గేదెల నుంచి వెలువడే మీథేన్ వాయువును సహజ ఆహారపదార్థాలతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత జోడించి ఆయన చేసిన పరిశోధనలకు బహుమతి లభించింది. బుధవారం విశ్వవిద్యాలయం డీన్ డా.సురేష్ కుమార్, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య ప్రతిభచాటిన విద్యార్థిని సహకరించిన ఆచార్యులు డాక్టర్ కే.సుధీర్‌ను వారు అభిమానించారు.



## సీఐ మల్లికార్జున్ రావుకు సన్మానం



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి ఆదివారం కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్‌ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ రావును సన్మానించిన అర్బన్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉదయం 10గంటలకు నగరి అర్బన్ తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన సీఐ మల్లికార్జున రావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు సన్మానించిన వారిలో నియోజకవర్గ జాతీయ కాపు సంఘం అధ్యక్షులు ఎం.వి బాబు అయ్యప్ప కదిరి వేలు ఎన్సీ శేఖర్ అరుణ్ మోహన్ బాబు కూడా ఉన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో అర్బన్ లోని అన్ని వార్డుల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జంతు మార్కెట్ యాప్‌ను ప్రారంభించిన వీసీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థి పూర్ణ ప్రసాద్ రూపొందించిన జంతు మార్కెట్ యాప్ ను వీసీ టాటా నర్సింగరావు ప్రారంభించారు. బుధవారం వీసీ ఛాంబర్లో జరిగిన ఈ కార్యక్రమానికి రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు హాజరయ్యారు. వీసీ మాట్లాడుతూ రైతులు, పశువుల యజమానులు, వ్యాపారులు, గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే విధంగా వర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థి రూపొందించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థికి మార్గదర్శకత్వం వహించిన ఆచార్య వివేకానంద రెడ్డిని, ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య సుబ్బారావులను ఉపకులపతి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పీసీ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఏఎంసి చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండల ఏఎంసీ చైర్మన్,డైరెక్టర్ల ప్రమాణ స్వీకారాలు కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ సుజాత, వైస్‌చైర్మన్‌గా త్యాగరాజు, డైరెక్టర్లుగా కవిత, గిరి, చంగల్ రెడ్డి, రఘునాథ రెడ్డి, ఈశ్వరయ్య, విజయమ్మ, భూదేవి, లక్ష్మీ నారాయణ, సుబ్రహ్మణ్యం, వెంకట రమణనాయుడు, కవిత, రెడ్డిశివ, సుబ్బరాజు, నిర్మల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ బాలాజీ, బీజెపి నాయకులు లోకేష్, బీజెపి మండల అధ్యక్షులు నాగరాజ, టిడిపి నాయకులు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని నరేంద్ర దుర్మరణం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం విరుపాక్షపురం ఎస్టి కాలనీ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం కమ్మకతురు గ్రామ వాసి గుద్లూరు నరేంద్ర తీవ్రంగా గాయపడం జరిగింది. నరేంద్రను శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌కు తరలిస్తుండగా మధ్య మార్గంలో మృత్యువాత పడ్డాడు జరిగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు.



## మాక్ అసెంబ్లీలో విద్యార్థులు ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని పలు నియోజకవర్గాలలో జరిగిన మాక్ అసెంబ్లీలో ప్రతిభ చూపిన 18మంది విద్యార్థులను జాయింట్ కలెక్టర్, నగర పాలకసంస్థ కమిషనర్ మౌర్య అభినందించారు. ఈ మేరకు తుడా కార్యాలయంలో ఏర్పాటు చేసి రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆమె డీఈఓ కేవీఎన్ కుమార్‌తో కలిసి విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. డీఈఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా జరిగిన మాక్ అసెంబ్లీ పోటీలలో ప్రతి నియోజకవర్గం నుండి ముగ్గురు విజేతలు ఎంపికయ్యారని తెలిపారు. సమగ్ర శిక్షా కోఆర్డినేటర్ గౌరీశంకర్ మాట్లాడుతూ మాక్ అసెంబ్లీ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో స్టేజ్ ఫియర్ తగ్గి, మాట్లాడే నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు. ఇందులో తిరుచానూరు పాఠశాల విద్యార్థిని చిన్మయశ్రీకి హెచ్ఆర్ మినిస్టర్, గూడూరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి సాగర్‌కు వ్యవసాయ శాఖ మంత్రిగా, పదవులు కేటాయించి రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీకి ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సురేష్, చంద్రశేఖర్ నాయుడు, సుధాకర్ నాయుడు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యం పరిశుభ్రతపై శిక్షణ తరగతులు నిర్వహించిన ఎంపీడీఓ

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం నందు పారిశుద్ధ్యం పరిశుభ్రతపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తడ మండల పరిధిలోని ప్రతి పంచాయతీ నుండి వెలుగు శాఖలో ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, ఇద్దరు ఎస్‌జిహెచ్ సభ్యులకు ఎంపీడీవో శేఖర్ నాయక్ పారిశుధ్యం, పచ్చదనం పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిరహించడం జరిగింది. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అలాగే పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మరియు ప్రతి కుటుంబసభ్యులకు పారిశుద్ధ్యం మరియు పచ్చదనంపైన గ్రూప్‌సభ్యులు తప్పకుండా తెలియజేయాలన్నారు. అలాగే ప్రతి కుటుంబంలో మరుగుదొడ్లు ఉండేటట్లు చూడవలెనని వాటిని ప్రతి ఒక్కరూ వాడుతూ ఉండాలని ప్రతి గ్రామ పంచాయతీ ఓడిఎఫ్ సాధించాలని కోరారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాతావరణ సమతుల్యతను కూడా కాపాడాలని కోరారు. బుధవారం నవంబర్ 26వ తేదీన రాజ్యాంగం ఆమోదం పొందిన దినము కార్యక్రమాన్ని కూడా మండల కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలివి రఘు రెడ్డి, వైస్ ఎంపీపీ, ఎస్ఐఆర్‌డి అబ్బర్వర్ ప్రసాద్, ఏపీఎం రాజారెడ్డి, వెలుగు సీసీలు పాల్గొన్నారు.



## విజయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విజయం సీబీఎస్ఈ పాఠశాల



నందు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 76 సంవత్సరాలు గడిచిన సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేయబడిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రాజ్యాంగ కర్తలు దేశ నాయకులు, అనేక రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే వేషధారణలో వచ్చి ఆకట్టుకున్నారు. ప్రత్యేకంగా పార్లమెంట్ నమూనా, రాజ్యాంగ పీఠిక,ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశసూత్రాలు, రాజ్యాంగం గూర్చిన పద్యాలు, ప్రతిజ్ఞ, వివిధ రాష్ట్రాలకు సంబంధించిన నృత్యప్రదర్శనలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయం విద్యా సంస్థల అధ్యక్షులు డాక్టర్ తేజో మూర్తి ప్రసంగిస్తూ ఇటువంటి కార్యక్రమాలు ప్రదర్శనలు విద్యార్థుల సృజనను వెలికి తీసి మెరుగుపరచడానికి ఎంతో ఉపకరిస్తాయని వ్యాఖ్యానించారు.పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ శైలజ మూర్తి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో మన భారతరాజ్యాంగ కర్తల శ్రమను గురించి,బాలల హక్కులు, విధులు, చట్టాలు, ఆర్టికల్స్ మొదలగు అనేక అంశాలను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శ్రీ చల్లప్ప మేస్త్రి మెమోరియల్ మెమోరియల్ అంబేద్కర్ భవన్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ కమిటీ చైర్మన్ డాక్టర్ పరవశివం మాట్లాడుతూ 76వ రాజ్యాంగ వార్షికోత్సవంలో పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యాంగం నిర్మాత అంబేద్కర్‌కి జైభీములు ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూరిత రాజ్యాంగం అన్ని వర్గాలకు సరిపడు రాజ్యాంగ లౌకికత్వాన్ని ప్రతిబింబిస్తూ విభిన్న జాతులకు సమానంగా రాజ్యాంగ అధికారం వచ్చే విధంగా సమన్యాయంగా రాజ్యాంగాన్ని రూపొందించారు. అంబేద్కర్ భవన్ సెక్రెటరీ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థిక సామాజిక విషయాలలో అసమాజమైన సమాజం అతిత్వరలో నిర్మించాలి లేనిచో అసమానమైన వర్గాలు ఈరాజ్యాంని ధ్వంసం చేస్తారని బాబాసాహెబ్ అంబేద్కర్ హెచ్చరించారు. ప్రతి ఒక్క భారతీయుడు తమ మతము గ్రంథాలకు అతీతంగా రాజ్యాంగాన్ని ప్రచారం చేయాలని రాజ్యాంగాన్ని పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పరమశివం ,సెక్రెటరీ నాగేశ్వరరావు, ట్రెజరర్ మురళి సమతా సైనిక్ దళ్ చైర్మన్ చిరంజీవి కమిటీ సభ్యులు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఏపీఎస్ఆర్టీసీ సర్కిల్‌వద్ద రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళితనాయకులు రాజేంద్ర, కోకిల సుబ్రహ్మణ్యం, పసలకృష్ణయ్య, రామచంద్రయ్య, కమలహర్, పూడి నాగరాజ్, గోవర్ధన్, దానిల్, గిరి, ఆనంద్, బోనపల్లి నాగరాజ్, బాబు, బాలకృష్ణ, చిన్న, రమేష్, ధర్మయ్య, ఊరందరు రంగయ్య, రామ్మూర్తి, వెంకట కృష్ణయ్య, సూర సురేష్,పఠాన్ ఫరీద్,జూమ్లేష, ఫజల్, షేక్ అస్లం, షేక్ సాహిద్, బాల, సుధీర్ పాల్గొన్నారు.



## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మణినాయుడు ఘనస్వాగతం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** బందిల బాలయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా వర్దయపాళ్యం మండలం కంచరపాలెంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన వైయస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి , సత్యవేడు నియోజకవర్గ వైయస్సార్‌సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్‌కి బి.ఎన్.కండ్రిగ మండలంలో ఘన స్వాగతం లభించింది. మండలఅధ్యక్షుడు కె.మణినాయుడు ఆధ్వర్యంలో మండల నాయకులు, యువ నాయకులు, మహిళలు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నేతల రాకతో బి.ఎన్. కండ్రిగ పల్లె సందడి మయం అయ్యింది. టపాసుల శబ్దం, జై జై వైయస్సార్ నినాదాలతో గ్రామం మొత్తం ఉత్సాహ వాతావరణంలో మునిగిపోయింది. నాయకులకు ప్రజలు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడి గురునాథం , జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు రాకేష్, విభాగ కార్యదర్శి రవేంద్ర రెడ్డి అనుబంధం విభాగాల నాయకులు అజయ్ రెడ్డి జయచంద్ర నాయుడు, రమణ మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళలు, యువకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేత్ర పర్వంగా శ్రీ పద్మావతి అమ్మవారి పుష్పయాగం







**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి నవాహ్నిక కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిసిన అనంతరం పుష్పయాగ మహోత్సవాన్ని టిటిడి బుధవారం సాయంత్రం అమ్మవారి ఆలయంలో నేత్ర పర్వంగా నిర్వహించింది.

**వేడుకగా స్నపన తిరుమంజనం....** ఇందులో భాగంగా ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపుతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. పుష్పయాగం సందర్భంగా టిటిడి ఉద్యానవన శాఖకు దాతలు సమర్పించిన 4 టన్నుల కుసుమాలను అమ్మవారి పుష్పయాగానికి వినియోగించారు. ఇందులో రెండు టన్నులు తమిళనాడు, ఒక టన్ను కర్ణాటక, ఒక టన్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి దాతలు అందించారు.



**వైభవంగా పుష్పాల ఊరేగింపు....** తొలుత మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో ఆస్థానమండపం నుండి పుష్పాలు, పత్రాలను అధికారులు, భక్తులు ఆలయ నాలుగు మాడవీధులలో ఊరేగింపుగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలోనికి తీసుకెళ్లారు. అనంతరం సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీ కృష్ణముఖ మండపంలో పుష్పయాగ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వైదికులు వేదపారాయణం నడుమ చామంతి, వృక్షి, సంపంగి, గన్నేరు, రోజా, మల్లెలు, మొల్లలు, కనకాంబరాలు, తామర, కలువ, మొగలి, మానుసంపంగి, సెంటు జాజులు, పగడపు పూలు వంటి 14 రకాల పుష్పాలు, మరువం, ధమనం, బిల్వం, తులసి, కదిరిపచ్చ వంటి ఆరు రకాల పత్రాలతో అమ్మవారికి పుష్పాంజలి చేపట్టారు. అద్భుతం శోభాయమానంగా సాగిన ఈ పుష్పయాగ మహోత్సవాన్ని చూసి భక్తులు భక్తి పారవశ్యంతో తన్మయత్వం చెందారు. బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల కానీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, గార్డెన్ డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఏఈవో దేవరాజులు, ఇతర ఉన్నతాధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## తిరుమలలో ట్రాఫిక్,రవాణా శాఖ అధికారులు
# సంయుక్తంగా తనిఖీలు



**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమలలో బుధవారం సాయంకాలం తిరుమల ట్రాఫిక్ పోలీసులు మరియు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా తనికీలు చేపట్టారు. తిరుమలకు వచ్చే వివిధ వాహనాలను అధికారులు రికార్డులు పరిశీలించారు. అధికారులు రెండు టీములుగా విడిపోయి ఒక టీం అప్ ఘాట్ వినాయక స్వామి టెంపుల్ దగ్గర ఇంకొకటి అలిపిరి డౌన్ ఘాట్ దగ్గర వాహనాల తనిఖీ చేయడం జరిగింది. ఇందులో మొత్తం 105 చలానాలకు ఫైన్ విధించి 3 లక్షల 17వేల రూపాయలు అమౌంట్ జరిమానా విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, హరిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.9 కోట్లు విరాళం

### దాతను అభినందించిన టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు మంతెన రామలింగరాజు తన కుమార్తె మంతెన నేత్ర, అల్లుడు వంశీ గాదిరాజుల పేరు మీదుగా తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయాల ఆధునీకరణకు గాను టీటీడీకి బుధవారం రూ.9 కోట్లు విరాళంగా అందించారు. టీటీడీ చైర్మన్ తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో మీడియా సమావేశం నిర్వహించి దాతను అభినందించారు. మంతెన రామరాజు 2012 లో కూడా టీటీడీకి రూ.16.06 కోట్లు విరాళంగా ఇచ్చారని చెప్పారు. తిరుమలలో భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనలో తన వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన ఆయనకు చైర్మన్ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో టీటీడీకి మరిన్ని విరాళాలు అందిస్తారని అశిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ నగరం ఎంపీ కలిశెట్టి



అప్పల నాయుడు, టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం గణనాధుని సేవలో కాణిపాకం ఆలయ నూతన పాలకమండలి సభ్యులు

**ఐరాల,(మేజర్‌న్యూస్):** కాణిపాకం స్వయంభూ శ్రీ వ రసిద్ధి వినాయక స్వామి వారని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్. కలికిరి మురళీ మోహన్ ఆధ్వర్యంలో చంద్ర శేఖర్ రెడ్డి, బి వి సురేష్, చంద్రకళ, అనుసూయమ్మ , సుధాకర్ రెడ్డి, సంధ్యారాణి, సునీత, శివప్రసాద్, నాగరాజు నాయుడు, సతీష్, సుబ్రమణ్యం రెడ్డి, కృష్ణవేణి, పద్మలత, వసంత, శ్రీవాణి, వంటి 15 మంది కాణిపాకం ఆలయ నూతన పాలక మండలి సభ్యులు స్వామివారిని బుధవారం ఉదయం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్ధం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఈవో పెంచల కిషోర్ ఎఈఓ రవీంద్ర బాబు, అర్చకులు సూపర్ డెంట్ కోదండపాణి, , వేదపండితులు, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ ఆవరణలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఈవో చేతులు మీదగా స్వామి వారి తీర్ధ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు,అందజేశారు. ఈ కార్యక్రమంలో , ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ సురేంద్ర నాయుడు, ఐరాల మండల తెలుగుదేశం పార్టీకన్వీనర్ హరిబాబు నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, ప్రధాన అర్చకులు ఎన్. సోమశేఖర్,సహాయ అర్చకులు బాలసుబ్రహ్మణ్యం, శ్రీనివాస ఆచార్యులు , ఆలయ సిబ్బంది,, తో పాటు పలువురు తెలుగు దేశం పార్టి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### కాణిపాకం గణనాధుని సేవలో పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీ మోహన్

కాణిపాకం స్వయంభూ శ్రీ వ రసిద్ధి వినాయక స్వామి వారని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్. కలికిరి మురళీ మోహన్ స్వామివారిని బుధవారం ఉదయం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్ధం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఈవో పెంచల కిషోర్ ఎఈఓ రవీంద్ర బాబు, అర్చకులు సూపర్ డెంట్ కోదండపాణి, , వేదపండితులు, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఈవో చేతులు మీదగా స్వామి వారి తీర్ధ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు,అందజేశారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం






**నాయుడుపేట,మేజర్ న్యూస్** రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయాన్ని పూర్తిగా లాభసాటిగా మార్చడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'రైతన్నా మీకోసం' అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. నాయుడుపేట మండల పరిధిలోని కూచివాడ గ్రామంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయశ్రీ పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ శ్రీకి మహిళలు కర్పూర హారతులు పట్టి పూల బాట వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించి కరపత్రాలు అందజేశారు. రైతులు, స్థానిక నాయకులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల అభిప్రాయాలను, సూచనలను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, దాని అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులను అన్ని విధాలా ఆదుకునేలా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని వివరించారు.వ్యవసాయ రంగంలో సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా ఉత్పాదకతను పెంచవచ్చుని, తద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చునన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాగర్ల రాజేంద్ర, ఎంపీడీఓ సురేష్ బాబు, వ్యవసాయ శాఖ ఏడి నాగార్జున, ఏవో గణేష్, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, పిఎసిఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, నాయకులు పేరం శెట్టి శ్రీరామ్ ప్రసాద్, సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కట్టా వెంకటరమణ రెడ్డి, కాపులూరు .చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం

### - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి ఎండ ఏ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తొట్టంబేడు మండలం పూడి గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి, రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు సమగ్రంగా తెలుసుకున్నాను. అన్నదాత సుఖీభవ నిధులు పంపిణీ, ప్రభుత్వ పథకాలు అమలు ప్రయోజనాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నాను. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆర్ మునిరాజా నాయుడు, తెలుగుదేశం నాయకులు లెక్కల మురళి నాయుడు, ఏఎంసి ఛైర్మెన్, మండల పార్టీ అధ్యక్షుడు, కూటమి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పాలసముద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమం



**గంగాధర నెల్లూరు, మేజర్ న్యూస్:** పాలసముద్రం మండలంలో బుధవారం నాడు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలో రైతులకు అందుతున్న పథకాల గురించి వాటి ప్రయోజనాల గురించి మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు రైతు ఫార్మర్ యాప్ ను వినియోగించుకోవాలని ఈ యాప్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు ఏ కాలంలో ఏ పంటలు వేయాలి పంటలకు మందులు ఎలా వాడాలి రైతులకు కావలసిన సమాచారం ఎప్పటికప్పుడు ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ కుమార్ ఎమ్మార్వో గురవప్ప మండల వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్ ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్ వ్యవసాయ సిబ్బంది తులసి పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘ నాయకులు దళిత గిరిజన సంఘం నాయకులు వివిధ రాజకీయ పార్టీ నేతలు, రిటైర్డ్ ఉద్యోగులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అందులో భాగంగా మన మాజీ మున్సిపల్ చైర్మన్ తీగల చంద్రశేఖర రావు మాట్లాడుతూ రాజ్యాంగం లేకపోతే నేను ఎప్పటికీ ఈ మున్సిపల్ చైర్మన్ పదవిని అధిరోహించే వారిని కాదు. కేవలం అంబేద్కర్ పెట్టిన రిజర్వేషన్ వల్లే చెప్పుకొచ్చారు. రాజ్యాంగం పుస్తకాలను పంపిణీ చేశారు. రాజ్యాంగం వలనే ఈరోజు భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా నడుస్తుందని కొనియాడారు. జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి. శ్రీకాంత్ గారు మాట్లాడుతూ ఆనాడు అంబేద్కర్ రెండు సంవత్సరాలు 11 నెలల 18 రోజులు అహర్నిషలు కష్టపడి వివిధ దేశాల రాజ్యాంగాన్ని వడపోసి ఒక అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన రోజు ,ఈ రాజ్యాంగం లేకపోతే ఈరోజు భారతదేశం నావి లేని పడవగా ముందుకు సాగేది. అటువంటి వాటికి అడ్డుకట్టు వేసి గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారు. ఈరోజుటికీ ప్రపంచంలోని అన్ని దేశాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తిస్తుంటే , భారతదేశంలో ఇంకా కుల వివక్షత గురవుతున్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ . అందుకు నిదర్శనం నూతనంగా ఏర్పాటు చేసిన పార్లమెంటు ముందు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోవడం.రాజ్యాంగంలో ప్రతిఫలాలు ప్రతి పేదవాడికి ,బడుగు బలహీన వర్గానికి సమపాలనలో సమన్యాయం జరిగినప్పుడే ప్రపంచ దేశాలు మధ్య భారతదేశం మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పవచ్చును. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర యానాది సంఘం అధ్యక్షులు చందమామల కోటయ్య, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగులు నాగరాజు, భాస్కర్, దళిత సీనియర్ నాయకులు అంబేద్కర్ బత్తయ్య, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## బృందావన్ పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు




**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ 76 వ దినోత్సవ వేడుకలు బుధవారం చిత్తూరు నగరంలోని బృందావన్ సీనియర్ సెకండరీ స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ కుమారి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులతో పాటు అధ్యాపక బృందంచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపకల్పన ద్వారా ప్రజలందరికీ స్వేచ్ఛ, సౌభ్రాతత్వం లభించిందని, ప్రపంచంలో అత్యున్నత విలువలు గలిగిన భారత రాజ్యాంగంను అందరూ గౌరవించాలని, బావి భారత పౌరులుగా ఎదగాలని, దేశ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ శైలజ కుమారి, పాఠశాల డైరెక్టర్ ప్రియ తేజ అభినందించారు.




# గిరిపురంను దత్తత తీసుకున్న ఎన్సీసీ




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో స్వచ్ఛ భారత్లో భాగంగా నగరాభివృద్ధికి మేము సైతం భాగస్వామ్యులు అవుతామని ఎన్సీసీ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎన్సీసీ నగర్ లోని హెడ్ క్వార్టర్ లో నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి యువ అన్వేష్ కలిసి ఎన్సీసీ డీడీజీ నర్సింగ్ సైలానీ, కల్నల్ సతీష్ దాహియా 29బెటాలియన్ కల్నల్ ప్రసన్న బుధవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవ, సమాజాభివృద్ధే లక్ష్యంగా ఎన్సీసీ తిరుపతి విభాగం పలు సేవ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా దేశంలోని స్మార్ట్ సిటీలలో భాగంగా తిరుపతి నగరాభివృద్ధికి ఎన్సీసీ విభాగం తమ వంతు కృషి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే నగర శివారులలోని పలు ప్రాంతాలల్లో ఎన్సీసీ. ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాలు, పోలియో టీకాలపై అవగాహన, మదకద్రవ్యాల వినియోగంపై కలిగే పర్యవసానాలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య భద్రతపై సూచనలు ఇవ్వడంతో పాటు విపత్తుల పరిస్థితిలో పలు సహాయక కార్యక్రంలో ఎన్సీసీ క్యాడెట్లు పెద్ద ఎత్తున సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారి తెలిపారు. దీంతో పాటు భవిష్యత్తులో తిరుపతికి చెందిన 29 ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో నగరంలోని గిరిపురం మురికి వాడ ప్రాంతాన్ని దత్తత తీసుకుని నగరపాలక సంస్థ సహకారంతో పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించనున్నట్లు తెలియజేశారు. అలాగే ఆరోగ్య సంరక్షణ, పరిసర ప్రాంతల శు భ్రతపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.

## ఎయిడ్స్ ప్రాణాంతక వ్యాధి

**గుడిపాల, మేజర్ న్యూస్:** స్థానిక సీఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎయిడ్స్ వ్యాధి అవగాహన సదస్సు లో వైద్యాధికారులు సంధ్య, మహేష్ చంద్రమోహన్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ప్రమాదకరమన్నారు. ఈ వ్యాధిన ఒక్కసారి పడితే జీవితాంతం వెంటాడుతూనే ఉంటుంది అన్నారు. ప్రస్తుతం చాలామంది ఈ సమస్య బారిన పడుతున్నారు. మన భావిత రాలు హెచ్ఐవి బారిన పడకుండా రక్షించుకోవాలంటే మరొకసారి హెచ్ఐవి గురించిన జ్ఞానాన్ని తెలుసు కోవడానికి మరియు చర్చించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాల్సిన అవసరం ఉంది అన్నారు. తదనంతరం కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ద్వారా ఎయిడ్స్ వ్యాధి గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# నవంబరు 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక

**నగరి, మేజర్ న్యూస్:** నవంబరు 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక దేశవ్యాపిత పిలుపులో భాగంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ నగరిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన.కార్మికులు రాజ్యాంగ బద్ధంగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు అమలు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకు అవిశ్రాంత పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలి...ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య . కార్మికులు రాజ్యాంగ బద్ధంగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు అవిశ్రాంత పోరాటాలకు కార్మికులు సన్నద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు. కార్మిక రైతు సంఘాల ఐక్యవేదిక దేశవ్యాపిత పిలుపుమేరకు నగరిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన,ధర్నా నిర్వహించారు.అనంతరం ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వేలన్ పట్టణ నాయకులు భాష అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో కోదండయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్స్ అమల్లోకి వచ్చాయి . వీటిలో కోడ్ అండ్ వేజెస్ (2019) ఇండస్ట్రియల్ రిలేషన్ కోడ్ (2020) కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ (2020) ఆక్యుపేషనల్ సేఫ్టీ వెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్ కోడ్ (2020) ఉన్నాయి. గతంలో ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం వీటిని తీసుకువచ్చింది ఈ లేబర్ కోట్లను ఉపసంహరించుకోవాలని కార్మిక వర్గం గత ఐదు సంవత్సరాలు అలుపు పెరగని పోరాటాలు కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టి ఇటువంటి చర్యలకు పాల్పడడం సరైనది కాని దాన్ని దీనిని తీవ్రంగా ఏఐటీయుసీగా ఖండిస్తున్నాము. ఈ నూతన లేబర్ కోడ్-2025 నూతన లేబర్ పాలసీ పేరుతో కార్మికులు జీవించే హక్కు హరించి వేస్తున్నారన్నారు.8 గంటల పని పోయి 12 గంటల పని, కనీసవేతనాలు పొందే హక్కు,సమ్మె హక్కు,యూనియన్ లు పెట్టుకునే హక్కు ఇలాంటి అనేక హక్కులు కోల్పోతారన్నారు.సమ్మె చేస్తే క్రిమినల్ కేసులు పెట్టి అరెస్ట్ చేసి జైలులో పెడతారన్నారు. నూతన లేబర్ పాలసీ ప్రకారం కార్మికులు సేవ చేయడం కోసమే పుట్టాడని సేవ చేయడం కార్మికుని నైతిక విధి అని వేతనాలు అడిగే హక్కు లేదంటూ నూతన లేబర్ పాలసీ అమలుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకుంటుందన్నారు.కార్మికునికి యజమాని ఎక్కువ వేతనం చెల్లిస్తే ఆయజమానికి పాపం చుట్టుకుంటుందంటూ కాలం చెల్లిన కర్మ సిద్ధాంతాలు అమలుకు నూతన లేబర్ పాలసీ ద్వారా పూనుకుంటుందన్నారు.లేబర్ కోడ్స్ కారణంగా అన్ని హక్కులు కోల్పోతున్నా ఇవన్నీ కార్మిక సంక్షేమం కోసమేనని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ఏ ఐ టి యు సి నాయకులు భాష సతీష్ సుబ్రమణ్యం నాగరాజు సిరవుదీన నంద కుమార్ రాజేంద్రన్ ఎ ఐ వై ఎఫ్ యువజన సంఘం నాయకులు ముత్తు నేతాజీ రాజకోటి సురేష్ కుప్పన్ ప్రసాద్ పాల్గొన్నరు.




# ఘనంగా జాతీయ పాల దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** భారత దేశ పాల మనిషిగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ వర్గీస్ కురియన్ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఇండియన్ డైరీ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ (ఐడిఏ-ఏపీ) చాప్టర్ ఎస్వీ వెటర్నరీ వర్సిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న కాలేజ్ ఆఫ్ డైరీ టెక్నాలజీలో బుధవారం జాతీయ పాల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వర్గీస్ కురియన్ చిత్రపటానికి ఐడిఎ, సిడిటి అధికారులు డాక్టర్ కురియన్ చిత్రపటానికి పుష్ప మాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. భారతదేశంలో పాడి పరిశ్రమ అభివృద్ధిలో గ్రామీణ పాల ఉత్పత్తిదారుల, మహిళల సాధికారతలో డాక్టర్ వర్గీస్ కురియన్ చేసిన సేవలను గుర్తు సేవలను పలువురు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా కుప్పం మండలం గరిగచ్చినీపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ నాగజ్యోతిని ఐడిఎ-ఎపి లోకల్ చాప్టర్ ద్వారా ఏపీ - 2025లో ఉత్తమ మహిళా పాడి రైతుగా గుర్తించి సత్కరించి రూ.10000/- నగదు బహుమతి, సర్టిఫికెటు కూడా అందజేశారు. అలాగే తిరుపతి లోని ఆరు వేర్వేరు ఎస్.వి. అగ్రికల్చర్ కాలేజ్, కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ కాలేజ్ ఆఫ్ డైరీ టెక్నాలజీ, ఎస్.వి. ఆర్ట్స్ కాలేజ్, డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ సైన్స్, ఎస్వీ యూనివర్సిటీ, డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ సైన్స్, ఎస్వీ ఉమెన్ యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులకు "పాల ఉత్పత్తిదారులకు మెరుగైన రాబడిని నిర్ధారించడం" అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. మొదటి ముగ్గురు విజేత విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జె.వి. రమణ, ఐడిఎ- ఏపీ స్థానిక చాప్టర్ చైర్మన్ డాక్టర్ రవి కుమార్, డైరీ సైన్స్ ఫ్యాకల్టీ డీన్, చాప్టర్ కార్యదర్శి డాక్టర్ కె.నాగేశ్వరరావు, అసోసియేట్ డీన్ డాక్టర్ గంగరాజు, డాక్టర్ మంజునాథ, కాలేజ్ ఆఫ్ డెయిరీ టెక్నాలజీ బోధన బోధనేతర సిబ్బంది, శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## రేణిగుంట ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పసుపులేటి హరిప్రసాద్

**రేణిగుంట, మేజర్న్యూస్:** రేణిగుంట ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన తిరుపతి మాజీ ఎమ్మెల్యే మోహన్, జనసేనా పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, పి.ఏ.సి సభ్యులు డా. పసుపులేటి హరిప్రసాద్ బీజేపీ నేత సామంచి శ్రీనివాలు పాల్గొన్నారు.?

## రేణిగుంట ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సిద్ధా గుంట సుధాకర్ రెడ్డి

**రేణిగుంట, మేజర్న్యూస్:** రేణిగుంట ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేన రేణిగుంట వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఉమ్మడి జిల్లా మాజీ డి.సి.సి.బి చైర్మన్ సిద్ధా గుంట సుధాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేణిగుంట లో మీడియా మిత్రులు ఏర్పాటు చేసుకున్న ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఎంతో ఆనందంగా ఉంది అని అలాగే ఈ యూనియన్ అధ్యక్షులు మురళి రాయల్ కందుకూరి కి ప్రధాన కార్యదర్శి అంకి సుబ్రమణ్యం కి పలువురు యూనియన్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో మీడియా పాత్ర చాలా విలువైంది అని తెలిపారు.

## భారత రాజ్యాంగం భారతీయుల ఆత్మ స్వరూపం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ప్రపంచంలోనే విశిష్టమైన రాజ్యాంగంగా గుర్తింపు పొందిందని, భారత దేశం ఒక భౌతిక రూపమైతే, రాజ్యాంగం భారతీయుల ఆత్మ స్వరూపమని ప్రిన్సిపల్ డాక్టర్ సి ప్రకాష్ బాబు తెలిపారు. ఎస్వీ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం బుధవారం నిర్వహించి అధ్యాపకులు విద్యార్థులచే పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటూ, భిన్నత్వంలో ఏకత్వాన్ని నిలుపుకుంటూ పౌరులకు స్వేచ్ఛలను ప్రసాదించి, సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వానికి సముచిత స్థానం కల్పించిందన్నారు.రాజ్యాంగ పరిరక్షణ భాధ్యత అంతిమంగా ప్రజలదని తెలిపి, రాజ్యాంగ రూపశిల్పి డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్ సభ్యులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, అధ్యాపకులు, పి.ప్రియవర్ధన బాబు, డా.సి.ఎల్.చెన్నా రెడ్డి, కె. కృష్ణ కిషోర్, డా.పి. ప్రసాద్, ఈ.లోకేష్ రెడ్డి, పి.జి. లావణ్య, సి. రేవతి, డా.వి.ప్రసన్న లక్ష్మీ, ఎస్.చంద్రికా భాయి, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఘనంగా దివ్యాంగుల క్రీడా పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్** వచ్చేనెల 3 తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎస్.వి.యూనివర్సిటీ స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆద్వర్యంలో దివ్యంగ క్రీడాకారుల జిల్లా స్థాయి క్రీడా పోటీలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులకు బ్యాట్మెంటన్ (బాలురు బాలికలకు), చెస్, అథ్లెటిక్స్ 100, 200 మీటర్లు, లాంగ్ జంప్, షాట్ పుట్, వాలీబాల్ పోటీలు నిర్వహించమని జిల్లా క్రీడా అధికారి శశి ధర్ ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలుగా నిలిచిన దివ్యాంగులకు ప్రశంసాపత్రాలు, పథకాలులను దివ్యాంగుల అసోసియేషన్ ప్రెసిడెంట్, టి.మోహన్ బాబు ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. సుమారు 27 మంది క్రీడాకారులు పాల్గొనారు. ఈ పోటీలను డిఎస్ఏ శిక్షకులు శ్రీలక్ష్మి, కరుణ, గోపి, హిందూజా, వినోద్, ఆది, ప్రేమ్ నాథ్, దయాజ్, నాగరాజు, నాని, విజయ్, అశోక్ పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం..



**సూళ్లూరుపేట రూరల్, మేజర్, న్యూస్.** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతాల్లో ఉన్న మాలమహానాడు, ఐడి జెన్, అంబేద్కర్ ధర్మ పోరాట సమితి , సంఘాల నాయకులు ఆధ్వర్యంలో బుదవారం పటణ ప్రాంతంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ దళితుల ఆశాజ్యోతి బి ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం న్యాయం , స్విచ్ఛ సమానత్వం, వంటి మౌలిక విలువలను ప్రతిబింబిస్తుందని అన్నారు. అంతే కాకుండా సార్వ భౌమ , సామ్యవాద, లౌకిక, ప్రజాసామ్య గణతంత్ర దేశంగా ఎదగడానికి ఆయన చేసి అపారమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు మునిరత్నం, చెంగయ్య, సాయి, ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఎర్ర బోతు సుబ్రమణ్యం, చెంగయ్య, గోఫి, దళిత జంద్ర లిస్టుల సంఘం అధ్యక్షుడు డి కిరణ్, చంద్రశేఖర్, ఆనంద్, ప్రసాద్, కిషోర్, నవీన్ తది తరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

## టిడిపి నేత ఎస్ జె జువెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్

## పోట్లపూడి రాజేష్ ఆధ్వర్యంలో ఘనం మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు





**నాయుడుపేట, మేజర్ న్యూస్** మనసున్న గొప్ప నాయకుడు వెలకట్టలేని అభిమానంతో ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకున్న మనసున్న గొప్ప నాయకుడని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అని టిడిపి యువ నాయకులు ఎస్ జె జువెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్అన్నారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ముందస్తు జన్మదిన వేడుకలు నాయుడుపేట పట్టణంలోని వారి నివాసంలో టిడిపి నేత ఎస్ జె జువెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,అమృత సరళ దంపతులకు పాదాభివందనం చేసి టిడిపి నేత పోట్లపూడి రాజేష్ శాలువా కప్పి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోట్లపూడి రాజేష్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో,ఆనందంగా ఉంటూ ప్రజాసేవలను విస్తృతం చేసి ప్రజల మన్ననలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయన కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్థసారధి దంపతులు,పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు గోను బాబు,ఆబోతుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో వైభవముగా శ్రీ వల్లి దేవసేన

# సమేత సుబ్రమణ్య స్వామి కళ్యాణం



**సూళ్లూరుపేట మేజర్, న్యూస్..** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని రైల్వేస్టేషన్ సమీపంలో వెలసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ నాగేశ్వర స్వామి ఆలయం లో బుధవారం సుబ్రమణ్య షష్టి సందర్భముగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి కి కళ్యాణం వైభవముగా నిర్వహించారు, ఆలయ ప్రధాన అర్చకులు సునీల్ కుమార్ శర్మ పర్యవేక్షణలో వేదపండితులు శాస్త్రోక్తముగా స్వామి అమ్మవార్లకు నూతన వస్త్రాలు సమర్పించి ,కన్యాదానం చేసి ,జీలకర బెల్లం పెట్టి ,మాంగల్యధారణ జరిపించి తలంబ్రాల వేడుకను జరిపించారు, కళ్యాణ ఉభయదాతలు పర్వతరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు ,ఆలయ చైర్మన్ తాటిపర్తి ఆదినారాయణ రెడ్డి దంపతులు తో పాటు ఆలయ పాలకమండలి సభ్యులు కూడా ఈ కళ్యాణ మహోత్సవం లో పాల్గొనడం జరిగింది, కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంచిపెట్టారు.

## తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో

## 76 వ భారతరాజ్యాంగ దినోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** 76 వ భారతరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు, దేవేంద్ర రెడ్డి, రోజ్ మాండ్ లతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సిబ్బందితో కలిసి రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టడంపై నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ దేవేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రపంచంలో అతి సమగ్రమైన, సమానత్వం మరియు సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించే గొప్ప రాజ్యాంగమని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టి, దేశ నిర్మాణంలో వారి కృషి ఈ దేశ ప్రజలకు శాశ్వత ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజాసేవలో ప్రతి అధికారి పారదర్శకత, బాధ్యతాయుత ధోరణి మరియు రాజ్యాంగ బద్ధ పరిపాలనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, న్యాయసూత్రాల పరిరక్షణ, ప్రజాస్వామ్య బలపరచడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ విధి నిర్వహణలో రాజ్యాంగ స్ఫూర్తి ప్రతి ఫలించాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## లింగ నిర్ధారణ వివక్షత రూపుమాపాలి.

### ఎంపిడిఓ శేఖర్ నాయక్

**తడ మేజర్ న్యూస్:** ప్రతి మహిళా చైతన్యం మార్పు కోసం ముందడుగు వెయ్యాలని లింగ నిర్ధారణ వివక్షత తను రూపుమాపాలని తడ ఎంపీడీవో శేఖర్ నాయక్ పిలుపునిచ్చారు అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తడ మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళా సదస్సు ర్యాలీ నిర్వహించారు ఏపీఎం రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా లింగ వివక్షత వ్యతిరేకంగా నవంబర్ 25వ తేదీ నుండి డిసెంబర్ 23వ తేదీ వరకు స్త్రీలపై వివక్షత వ్యతిరేకంగా ర్యాలీలు మహిళా సదస్సులు నిర్వహిస్తున్నామని మహిళల్లో చైతన్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు మండల ఎంపీపీ రఘు సీసీలు చంద్రయ్య జనార్దన్ వెంకటేశ్వర్లు మురళి సమైక్య మహిళలు పాల్గొన్నారు.



## టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో రాజ్యాంగ అవతరణ దినోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) కార్యాలయంలో రాజ్యాంగ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి. శ్రీనివాస్ ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రమాణం చేయించారు. ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని 'సంవిధాన్ దివస్ ' ప్రతి ఏడాది జరుపుకుంటున్నామని వివరించారు. భారత ప్రజాస్వామ్య విలువలకు ప్రధాన మూలం రాజ్యాంగం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో పోలీసులు ముఖ్యులని, పోలీసులు రాజ్యాంగాన్ని సంరక్షించాల్సిన బాధ్యత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణ లో రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ జె. కులశేఖర్, డిఎస్పీ లు వి. శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్, సీఐ ఎస్ ఖాదర్ భాషా, ఆర్ఐ సాయి గిరిధర్, ఎస్సై రఫీ, ఆర్ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### సీనియర్ నాయకులు జలదంకి మధుసూదన్ రెడ్డికి

## అయ్యప్ప సేవా సంఘం సభ్యుల నివాళులు

**నాయుడుపేట, మేజర్ న్యూస్** సీనియర్ నాయకులు,ప్రముఖ కాంట్రాక్టర్ జలదంకి మధుసూదన్ రెడ్డికి భగవాన్ శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు నివాళులర్పించారు.బుధవారం అయ్యప్ప స్వామి 44వ జ్యోతి పూజోత్సవ ఆహ్వానం బుక్ లెట్ ను ఆవిష్కరించిన సందర్భంగా ఆ సంఘం సభ్యులు మధుసూదన్ రెడ్డికి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలదంకి మధుసూదన్ రెడ్డి భగవాన్ శ్రీ అయ్యప్ప సేవా సంఘం కన్వీనర్ గా జ్యోతి పూజోత్సవ కార్యక్రమాల్ని విజయవంతంగా నిర్వహించే వారిని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం అధ్యక్షులు కామిరెడ్డి రాజారెడ్డి,ఉపాధ్యక్షులు కనమర్లపూడి. సుబ్రహ్మణ్యం(సురేష్ ),చిరువెళ్ల మునిరాజా,చిట్టేటి అంకయ్య,డి సీ కిషోర్,కోశాధికారి జలదంకి వెంకట కృష్ణారెడ్డి,గౌరవ సలహా సభ్యులు పాపాడి చంద్రారెడ్డి,సిహెచ్ ముని ప్రసాద్,డి సి యతీంద్ర,చదలవాడ కుమార్, శిరసనంబేటి కరుణాకర్ రెడ్డి,గుండాల సురేష్ రెడ్డి,కాల గంధ సునీల్,బి ఎల్ శ్రీనివాసులు,గాదిరెడ్డి గోపి, ఎం జలంధర్ కుమార్,చిరువెళ్ల బాబ్జి,పలువురు సభ్యులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి జ్యోతి పూజోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## భగవాన్ శ్రీ అయ్యప్ప స్వామి 44వ జ్యోతి పూజోత్సవం బుక్ లెట్ ఆవిష్కరణ



**నాయుడుపేట,మేజర్ న్యూస్** స్నేహపూర్వక వాతావరణంలో రాజకీయాలకు అతీతంగా ప్రతిఏట ఎంతో వేడుకగా నిర్వహించి భగవాన్ శ్రీ అయ్యప్పస్వామి పూజోత్సవాన్ని ఈ ఏడాది కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని భగవాన్ శ్రీ అయ్యప్పస్వామి సేవా సంఘం అధ్యక్షులు కామిరెడ్డి రాజారెడ్డి తెలియజేశారు. నాయుడుపేటలోని గడియారం సెంటర్ వద్ద అయ్యప్పస్వామి 44వ జ్యోతి పూజోత్సవానికి సంబంధించిన కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ముందుగా కమిటీ సభ్యులుగా ముఖ్యపాత్ర పోషిస్తూ వచ్చి ఇటీవల స్వర్గస్తులైన జలదంకి మధుసూదన్‌రెడ్డికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కామిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ గత 43 ఏళ్లుగా కేరళ తరహాలో అత్యంత వైభవంగా జ్యోతి పూజోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నామని ఈ క్రమంలోనే ఈ ఏడాది కూడా జ్యోతి పూజోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డిసెంబర్ 4వ తేదీన ఉదయం గణపతి హెూమం, సాయంత్రం అఖండ కర్పూరజ్యోతి పూజోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 5వ తేదీన అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనమర్లపూడి సుబ్రమణి, చిరువెళ్ల మునిరాజా, గాధిరెడ్డి గోపి, జలదంకి వెంకటకృష్ణారెడ్డి, పసల గంగాప్రసాద్, పాపారెడ్డి చంద్రారెడ్డి, బీల్ శ్రీనివాసులు, డిసి యతీంద్ర, చదలవాడ కుమార్, శిరసనంబేటి కరుణాకర్‌రెడ్డి, కాలగంధ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారమే ఆరోగ్యానికి మేలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా లేప్రోసి, ఎయిడ్స్ టిబి నివారణ అధికారి వారి కార్యాలయం సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు హెచ్.ఐ.వి. ప్రభావిత పిల్లల అవసరాల పై వివిధ శాఖల సిబ్బందితో సమన్వయ సమావేశం జిల్లా వైద్యాధికారి డా.బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించినట్టు జిల్లా లేప్రసి ఎయిడ్స్ టీబి అధికారి, డా. పి . శైలజ తెలియజేసారు. జిల్లా లేప్రసి ఎయిడ్స్ టీబి అధికారి మాట్లాడుతూ హెచ్.ఐ.వి. ప్రభావిత పిల్లలు వారి కుటుంభ సభ్యులు, స్వచ్చంద సంస్థలు విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖవారితో సమన్వయ సమావేశము ఏర్పాటు చేయడమైనది. హెచ్.ఐ.వి. ప్రభావిత పిల్లలు అవసారాలు ఎదుర్కొటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారాలన లక్ష్యంతో హెచ్.ఐ.వి. ప్రభావిత పిల్లలతో ఈ సమావేశము నిర్వహించారు. ప్రభావిత రోగులు తీసుకుంటున్న జాగ్రత్తలు, చర్యలను అడిగి తెలుసుకున్నారు. హెచ్.ఐ.వి. ప్రభావిత పిల్లలు ఏ.ఆర్.టి మందులను సక్రమంగా తీసుకుంటూ, పౌష్టికాహారం తీసుకోవాలని తద్వారా ఆరోగ్యం మేరుగుపరుచుకోవచ్చని అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న మండలములలో హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న హెచ్.ఐ.వి. ప్రభావితమైన 14 నుండి 25 సంవత్సరాల వయస్సు గల పిల్లలతో సమస్యలు అవసరాలు గుర్తింపు పరిష్కారానికి అవసరమైన చర్యల గురించి జిల్లా స్థాయి హెచ్.ఐ.వి./ఎయిడ్స్ ఎస్.వి.డి.ఎస్ స్వచ్చంద సేవా సంస్థ నెట్ వర్క్ సిబ్బంది కూడా భాగస్వామ్యం చేసి అవగాహన కార్యాక్రమాలు నిర్వహించేల చర్యలు తీసుకోవాలని సూచించడమైనది. ఇతర స్వచ్చంద సేవా సంస్థలు ముందుకు వచ్చి హెచ్.ఐ.వి./ఎయిడ్స్ కార్యాక్రమాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కలిపించాలని కోరారు. అనంతరం పలు చిన్నారులకు పౌష్టికాహారం అందించారు.ఈ కార్యక్రమమునకు, జిల్లా లేప్రసీ, ఎయిడ్స్ మరియు టి.బి. అధికారి, డా. శైలజ నోడల్ ఆఫీసర్ డా. మల్లీశ్వరి , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కోటిరెడ్డి, సురేంద్ర, మంజునాథ్ , రమేష్ మరియు పలు స్వచ్చంద సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు చిత్తూరు టూటౌన్ పోలీసుల అవగాహన



**చిత్తూరు(క్రైమ్):** చిత్తూరు టూ టౌన్ సిఐ నెట్టికంటయ్య, ఎస్ఐ రమేష్ మరియు వారి సిబ్బందితో కలిసి బుధవారం నగరంలోని విజయలక్ష్మి కాలనాలో ఉన్న గర్ల్స్ బి.సి హాస్టల్‌ను సందర్శించారు. హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థినులకు నూతన మాదకద్రవ్యాలు (ఎన్ డి పి ఎస్ ) ప్రభావాలు, వాటి వల్ల కలిగే శారీరక-మానసిక సమస్యలు, వాటి చట్టపరమైన పరిణామాలపై అధికారులు సవివరంగా అవగాహన కల్పించారు. ఇటీవల యువతలో పెరుగుతున్న మాదకద్రవ్య దుర్వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి విద్యార్థి ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా మత్తు పదార్థాలను ప్రలోభపెట్టి అందించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇంటర్నెట్ వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు సైబర్ నేరాలకు బలవకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులు వివరించారు. వ్యక్తిగత వివరాలు పంచుకోవడం, తెలియని లింకులు ఓపెన్ చేయడం, సోషల్ మీడియాలో అనవసర పరిచయాలను పెంచుకోవడం ఎంత ప్రమాదకరమో ఉదాహరణలతో చెప్పి అవగాహన కల్పించారు. అదేవిధంగా పోక్సో చట్టం, మహిళలపై నేరాలు, వేధింపులు, శారీరక మరియు మానసిక దాడులపై కఠిన శిక్షలు అమలులో ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా తక్షణం పోలీసులను సంప్రదించాలి, లింగభేదం లేకుండా ప్రతి వ్యక్తి భద్రతకు పోలీసులు కట్టుబడి ఉన్నారని సిఐ నెట్టికంటయ్య అన్నారు. అనంతరం హాస్టల్‌లోని విద్యార్థులను వ్యక్తిగతంగా కౌన్సెలింగ్ చేసి, భద్రతా చర్యలు, స్వీయరక్షణ ప్రాధాన్యత, అత్యవసర సందర్భాల్లో పాటించాల్సిన విధానాలను వివరించారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులందరికీ పెన్నులు మరియు పరీక్షా ప్యాడ్‌లను పంపిణీ చేసి, చదువులో ముందుకు సాగాలని అధికారులు ప్రోత్సహించారు. హాస్టల్ నిర్వాహకులు పోలీసుల అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు.

## కుసలి నది ఏటు కాలువలో పడి యువకుడు మృతి

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కుశస్థలి నది ఏటుకాలువలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన కార్వేటినగరం మండలం కొల్లాగుంట పంచాయతీ బట్టు వారి పల్లి డేటు ఏటు కాలువ పడి మృతి చెందాడు. బెంగళూరులో నివాసం ఉన్న విజయ్ కుమార్ వారి అవ్వ గారి ఇల్లు చౌక్కామడుగు కాపురమున్న భానుమతి ఇంటికి వెళ్ళాడు. వెళ్లిన తర్వాత పరిసరాలు చూసుకొని వస్తానని ఆవకి చెప్పి వెళ్ళిపోయాడు. బట్టువారిపల్లి గ్రామం సమీపంలో ఉన్న కుశస్థలి నది ఏటు కాలువ ప్రమాదవశాత్తు పడిపోయాడు. మృతునికి ఈత రాదు, చుట్టుపక్కల వారు గమనించి వెంటనే పుత్తూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించి, వారు వచ్చి ఏటు కాలువ ఉన్న నీటిని తోడేలోపు విజయ్ కుమార్ మృతి చెందాడు. మృతదేహాన్ని పుత్తూరు శవ పంచినామని నిమిత్తం తరలించారు.

## అంబేడ్కర్ అడుగుజాడల్లో అందరూ నడవాలి

### నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా

**మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**
**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మున్సిపల్ కమిషనర్**

**నాయుడుపేట ,మేజర్ న్యూస్** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీమ్‌రావ్ అంబేడ్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం నాయుడుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో 77వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో కలిసి రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టడంపై నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా నాయుడుపేట నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలో అతి సమగ్రమైన,సమానత్వం, సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించే గొప్ప రాజ్యాంగమని పేర్కొన్నారు.రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టి,దేశ నిర్మాణంలో వారి కృషి ఈ దేశ ప్రజలకు శాశ్వత ప్రేరణగా నిలుస్తుందన్నారు.ఈ సందర్భంగా వారు ప్రజాసేవలో ప్రతి అధికారి పారదర్శకత, బాధ్యతాయుత ధోరణి,రాజ్యాంగ బద్ధ పరిపాలనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం,న్యాయసూత్రాల పరిరక్షణ,ప్రజాస్వామ్య బలపరచడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ విధి నిర్వహణలో రాజ్యాంగ స్ఫూర్తి ప్రతి ఫలించాలని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత

### ప్రిన్సిపల్ ప్రకాష్

**చంద్రగిరి, మేజర్ న్యూస్** సమాజంలో పర్యావరణం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ అన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం బుచ్చినాయుడు పల్లి గ్రామంలో చంద్రగిరి ప్రభుత్వ బాలుల కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అంటు వ్యాధులకు దూరంగా ఉండాలని కోరారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఇంటి నివాస ప్రాంతాల్లో నీటి నిలువలు ఉంచుకోకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. కాసిన నీటిని మాత్రమే తాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతినెల రెండవ శనివారం పరిసరాలను శుభ్రం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్ బాబు, అధ్యాపకులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ ఉద్యోగులపై పెడుతున్న అక్రమ కేసులను వెంటనే తొలగించాలని ఎన్ఎంయుఏ




**సత్యవేడు మేజర్ న్యూస్:** ఆర్టీసీ అధికారులు 1/2019 సర్కులర్ ను తుంగలో తొక్కుతున్నారని అధ్యక్షులు పార్థసారథి, రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య, సెక్రటరీ బాబు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 1/2019 సర్కులర్లు ఉన్నతాధికారులు పక్కదారి పట్టిస్తున్నారు అన్నారు. సర్కులర్ ను అమలు చేయడానికి బదులుగా ఉద్యోగులపై కఠినమైన ఆంక్షలు వేధింపులు కొనసాగిస్తున్నారు అన్నారు. జీవో లో లేని అంశాలను అధికారులు ఇష్టారీతిగా శ్రమించే ఆర్టీసీ ఉద్యోగులపై మోపడం తగదన్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకోవాలన్నారు. ప్రభుత్వమిచ్చిన జీవోను అమలు చేయవలసిన అధికారులు వాటిని పక్కదారి పట్టించడం తగదన్నారు. ఆర్టీసీ ఉద్యోగులపై అక్రమ కేసులు, సస్పెన్షన్లు తొలగించాలి డిమాండ్ చేశారు.అధికారుల తీరు మారకుంటే ముద్దు ముద్దు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.అనంతరం డిపో గేటు ముందు నిలబడి నిరసన తెలుపుతూ జీవోను యదార్థంగా కొనసాగించాలని నినాదించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎన్ ఎం యు ఏ స్టేట్ సెక్రటరీ ఎం చెంచులయ్య , డిపో సెక్రటరీ వి బాబు , డిపో ప్రెసిడెంట్ పార్థసారథి, డిపో గ్యారేజ్ సెక్రెటరీ ఎస్ శేఖర్ , రీసన్ కమిటీ మెంబర్ నరేష్ , డిపో కమిటీ సభ్యులు, గ్యారేజ్ కమిటీ సభ్యులు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



## జీవన ధార ఫౌండేషన్ కు బీరువా విరాళం

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణం నందు బీజేపీ సీనియర్ నాయకులు మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ పెద్దలు నాయనివారి రామన్న బుధవారం క్రిష్ణమ్మగారి జీవన ధార ఫౌండేషన్ కార్యాలయానికి బిరువాను విరాళముగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రామన్న ను ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు క్రిష్ణమ్మ గారి జనార్దన్, ఫౌండేషన్ సభ్యులు కలిసి ఘనంగా సన్మానించినారు. అనంతరం మెమొంటో ను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశీ విశ్వేశ్వర స్వామి గుడి డైరెక్టర్ ఎన్టీఆర్ ప్రసాద్,గంగమ్మ గుడి డైరెక్టర్ ఆనందతీర్థ రావు,మోహన్, శక్తి, బసవ లింగన్న,రమేష్, నాగేంద్ర కిరణ్, హేమగిరి, తదితరులు పాల్గొన్నారు.

## తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానము హుండీ లెక్కింపు.

### తలకోన ఆలయ హుండీ ఆదాయం రూ. 4.15 లక్షలు.



**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ తిరుపతి ఇన్స్పెక్టర్ పి.ఫణి రాజ శయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 68 రోజులకు గాను హుండీ ఆదాయం లెక్కించడం జరిగిందన్నారు. దేవస్థానం ఆదాయం రూ.4,15,363 వచ్చిందన్నారు. అన్నదానం హుండీ ఆదాయం రూ.45,872 లు వచ్చిందన్నారు. అలాగే తలకోనలో నిర్వహించాల్సిన బహిరంగ వేలం పాటను డిపాజిట్ దారులు రాకపోవడంతో నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ జె. సోమనాథ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సి.రవీంద్ర రాజు, పాలక మండలి సభ్యులు జి.రాజన్న , సిరివేలు, రమేష్, ఎం.శశికళ, జి రాజేశ్వరి, ఎన్.ఇందిరా , చెంగమ్మ, శోభా, కె.చలపతి, ఎం.ఈశ్వరయ్య, ఎక్స్ అఫిషియో ఎ.సత్య ప్రసాద్ శర్మ ముఖ్య అర్చకులు ఎ.శివ ప్రసన్న శర్మ పాల్గొన్నారు.

## సచివాలయాలు తనిఖీ



**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ రవీంద్ర బుధవారం టీఎస్ అగ్రహారం, గంటా ఊరు, ఆర్కే స్ట్రీట్ సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. పలు రికార్డులను తనిఖీ చేసి సూచనలు ఇచ్చారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎన్. వెంకటే గౌడ అదేశాల మేరకు బుధవారం పలమనేరు పట్టణంలో ని పద్మశ్రీ సర్కుల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారత దేశానికి జీవనాడి భారత రాజ్యాంగం. కోట్లాది మంది భారతీయుల ఆత్మ అయిన రాజ్యాంగానికి ఆమోదం లభించిన ఈ రోజున అంబేద్కర్ కి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్ రెడ్డి,చెంగారెడ్డి, ప్రహల్లాద, మురళీకృష్ణ, రవి, నాగరాజ్, నరేష్,సుందరేశ్, శ్యామ్ సుందర్ రాజ్,కమల్, హైదర్, ప్రసాద్ రెడ్డి, సోమ సుందరం రెడ్డి,హేమంత్, ముజ్జు, సేటు, హరీష్, షరీఫ్, బాబా,నాయకులు, కార్యకర్తలు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పక్కా గృహాలకు ఆన్లైన్లో నమోదు కాకుంటే అనర్హులే

**గృహ నిర్మాణ లబ్ధిదారుల ఆందోళన** | **అధికారుల పనితీరుపై అసంతృప్తి**



**చిట్టమూరు, మేజర్న్యూస్:** దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడన్న సామెత గుర్తుండే ఉంటుంది. ఇది అక్షరాల చిట్టమూరు అధికారులు పనితీరుకు అద్దం పడుతుంది. మండలంలోని పలు గ్రామాల నాయకులు, స్థానికులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్ధిదారుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుని ఇళ్ల నిర్మాణాల యూనిట్ విలువను పెంచి అదనపు సాయం చేయడానికి నిర్ణయం తీసుకుంది. అదనపు సాయానికి అనుమతిస్తూ తాజాగా ఉత్తర్వులు కూడా జారీ చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా ఇళ్ళను మంజూరు చేశారు. వాటి నిర్మాణాలూ వివిధ దశల్లో నిలిచిపోయాయి. ప్రభుత్వం అదనపు సాయానికి విడుదల చేసిన ఉత్తర్వులు అమలు దిశగా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఆన్లైన్లో పేర్లు నమోదు చేపట్టింది. దీంతో మండలంలోని 23 పంచాయితీలకు ప్రత్యేకంగా అధికారులను నియమంచి ఆన్లైన్లో నమోదు ప్రక్రియను ప్రారంభించారు. అధికారుల పనితీరులో అలసత్వం, నిర్లక్ష్యం వెరసి కొన్ని పంచాయితీలలో ఆన్లైన్లో లబ్ధిదారుల నమోదు నేటికీ తూతూమంత్రంగా చేపట్టడంపై లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నమ్మి ఓట్లేసిన పేదలకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించినా ఆన్లైన్లో లబ్ధిదారుల పేర్లు నమోదులో అధికారుల అలసత్వం వహించడంపై ఆయా పంచాయతీల ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆన్లైన్ నమోదుకు నవంబర్ నెలాఖరుతో గడువు ముగుస్తున్న నేపథ్యంలో మూడు రోజుల్లో అర్హులైన గృహ నిర్మాణ లబ్ధిదారులకు న్యాయం చేస్తారా..లేక కొందరు అధికారుల నిర్లక్ష్యంతో అనర్హులుగా మిగిలిపోవాల్సి వస్తుందో వేచి చూడాల్సి ఉంది.

**అర్హత ఉన్న అందర్నీ ఆన్లైన్లో నమోదు చేస్తాం: గృహ నిర్మాణ శాఖ ఏఈ సుధీర్...**

ఇదే విషయంపై గృహ నిర్మాణ శాఖ ఏఈ సుధీర్ ను మేజర్ న్యూస్ వివరణ కోరగా మండలంలో 2వేల వరకు అర్హత ఉన్న లబ్ధిదారులకు గాను 1100 వరకు 50శాతంకు పైగా ఇప్పటికే ఆన్లైన్లో నమోదు చేసినట్లు చెప్పారు. అర్హత ఉన్న కొందరి పేర్లు ఆన్లైన్లో నమోదు చేసినప్పుడు ఎగ్జిస్ట్ పేరుతో అనర్హులుగా సూచించడం,సకాలంలో సర్వర్లు, సిగ్నల్ సమస్యలతో కొన్ని పంచాయితీల్లో అర్హులైన లబ్ధిదారులను ఆన్లైన్లో నమోదు చేయాల్సిన ప్రక్రియ ఆలస్యమైందని,ఎంపీడీవో సహకారంతో అధికారుల ఆధ్వర్యంలో అర్హులైన అందరినీ ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు.




## ప్రజాస్వామ్యానికి పునాది రాజ్యాంగం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారత దేశ ప్రజాస్వామ్యానికి పునాదిగా మారిందని, తద్వారా పీడిత ప్రజలు రాజ్యాంగం హక్కులను వినియోగించుకొని ప్రజాస్వామ్యంలో జీవిస్తున్నారని ఎస్జిఎస్ ఆటో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సత్యనారాయణ తెలిపారు. ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన విద్యార్థులకు భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కల్పించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి సులోచన రాణి (ఎన్ ఎస్ ఎస్ పి ఓ), వైస్ ప్రిన్సిపల్ డి పరమేశ్వర, ఇ.విజయ భాస్కర్, డాక్టర్ శ్రీధర్ డాక్టర్ నరేష్ అశోక్ అధ్యాపకులు జే.కొండలరావు, డాక్టర్ ఎస్ అనిల్ కుమార్, చంద్రశేఖర్ ఆజాద్, రోమేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం ఆర్ కే వి పేట పంచాయతీలో అన్నదాత సుఖీభవఇంటింటి ప్రచారం- రైతన్న మీ కోసం కార్యక్రమంలో కరపత్రాలను ఎంపీడీవో చంద్రమౌళి పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రచ్చబండ వద్ద రైతు కుటుంభాలతో కలసి అవగాహన కల్పిస్తు రైతుల అభిప్రాయాలను తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జ్ లు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దార్ పరమేశ్వర స్వామి అన్నారు. బుధవారం మండలంలోని బోడెవాడ్లపల్లి గ్రామ పంచాయతీ, సారగుంటపల్లి, వలసపల్లి రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే నాని ఆదేశాల మేరకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రవి నాయక్, అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగార్జున, వెటర్నరీ అసిస్టెంట్ వీర నాగయ్య, ప్రకృతి వ్యవసాయం అసిస్టెంట్ మల్లికార్జున, ఉషారాణి, టీడీపీ సీనియర్ నాయకులు రాజశేఖర్ నాయుడు, చిత్తూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్. మహేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు హేమ రత్నం, వాణిజ్య విభాగం అధ్యక్షులు శ్రీధర్ నాయుడు, బూత్ కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథం, కో కన్వీనర్ జై చంద్ర, టీడీపీ నాయకులు బి.వి.రెడ్డి, చంగల్ రాయులు, రాజన్న, శివ కుమార్ రెడ్డి, హరిబాబు, సిద్దేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ని సత్కరించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంటలో నూతనంగా ప్రారంభించిన ప్రెస్‌క్లబ్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గోన్న తూకివాకం గ్రామపంచాయతీ సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మునిశేఖర్ రెడ్డికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళిరాయల్ కందుకూరి, ప్రధానకార్యదర్శి సుబ్రహ్మణ్యం దుశాల్వాతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రేణిగుంట మండలంలో నూతన ప్రెస్‌క్లబ్ కార్యాలయం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**బియన్ కండ్రిగ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కరెస్పాండంట్ విద్యా ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ప్రిన్సిపాల్ మేరీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేడు రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ ని స్మరించుకుంటూ ఆయన రూపొందించిన రాజ్యాంగం న్యాయం, స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను రాజ్యాంగం ప్రతిబింబిస్తుందని తెలిపారు.సార్వభౌమ,సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశం ఎదగడానికి ఆయన చేసిన కృషి అపారమైనదని, రాజ్యాంగ విలువలను కాపాడాలని పారదర్శకత, బాధ్యత, మనందరి బాధ్యతని పేర్కొన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఈ రోజు విద్యాస్ వికాస్ స్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి డా.బి ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి ఘననివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు.



## సావిత్రమ్మకి శ్రద్ధాంజలి ఘటిస్తున్న వైసీపీ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రముఖ కాంట్రాక్టర్ లక్కమనేని మధుబాబు, లక్కమనేని శేఖర్ తల్లి కీ:శే: లక్కమనేని సావిత్రమ్మ బుధవారం అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహాని సందర్శించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలిగిన భగవంతుని కోరుకుంటున్నాను అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేసారు.లి సంతాపం తెలిపిన వారిలో అడ్వకేట్ అంజూరు లక్ష్మణ గిరిబాబు, శ్రీవారి సురేష్, కంటా ఉదయ్ కుమార్ తదితరులు సంతాపం తెలియజేశారు.





## సావిత్రమ్మకు ఎమ్మెల్యే శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ టిడిపి సీనియర్ నేత లక్కమనేని మధుబాబు తల్లి సావిత్రమ్మ బుధవారం స్వర్గస్తులయ్యారు. సావిత్రమ్మకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు నివాళులర్పించారు. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు, తెలుగుదేశం పార్టీ నేతలు రంగినేని చెంచయ్య నాయుడు, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, రావిళ్ళ మునిరాజా నాయుడు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థ సేవలు అందించడమే లక్ష్యం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని, ప్రజలకు మంచి జరుగుతుందంటే అలుపెరుగుక అహర్నిశలు కృషి చేస్తానని చిత్తూరు ఎమ్మెల్యే గురజాలజగన్‌మోహన్ తెలిపారు. బుధవారం కార్పొరేటర్ అశోక్ కుమార్, స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు ఇరువారం వద్ద సప్లై ఛానల్ పరిశీలన కోసం వెళ్లిన ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ బండిబాటలో కారు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ద్విచక్ర వాహనాన్ని స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లారు. కాజూరు చెరువుకు నీరు అందించాలనే లక్ష్యంతో సప్లై ఛానల్‌ను శుభ్రంచేసే పనులకు భూమి పూజ చేశారు. వేగంగా పనులు పూర్తి చేసి నీవా నదినుంచి నీటిని కాజూరు చెరువుకు మళ్ళించాలన్నారు. కార్యక్రమంలో చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ నరసింహ ప్రసాద్, కాజూరు బాలాజీ, కార్పొరేటర్ అశోక్, నాయకులు పాల్గొన్నారు.



## మా స్థలాన్ని మాకు ఇప్పించండి

### అధికారులకు బాధితుడు గిరిధర్ విజ్ఞప్తి




**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** చట్టబద్ధంగా కొనుగోలు చేసిన 3వేల23చదరపు అడుగుల స్థలాన్ని కబ్జాచేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని తమ స్థలాన్ని తమకు అప్పగించాలని పుత్తూరు మండలం, తిరుమలకుప్పం గ్రామాని కి చెందిన ఎన్.గిరిధర్ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణవనం మండలం కళ్యాణపురం గ్రామలెక్క దాఖల సర్వేనెంబర్ 49/3 నందు 3వేల 23చదరపు అడుగుల స్థలాన్ని 2023లో చట్ట ప్రకారం కేకే.సతీష్‌కుమార్ వద్ద కొనుగోలు చేయడం జరిగింద న్నారు. అనంతరం తమ దగ్గర ఉన్న డబ్బుతో పాటు, బ్యాంకు నుండి రూ.70లక్షల లోన్ తీసుకుని ఒక చిన్న డైరీ యూనిట్‌ను స్థాపిం చామన్నారు. వ్యాపారం అంతంత మాత్రంగా జరుగుతున్న సమయంలో కొందరు పాత లేఅవుట్ల దుర్వినియోగం సెప్టెంబర్ 2024లో పాత లే-అవుట్లు(1993, 2010) కారణంగా వచ్చిన గందరగోళాన్ని కొంతమంది భూకబ్జాదారులు దుర్వినియోగం చేయడం ప్రారంభించారన్నారు. ఈ క్రమంలో రాజేష్,కుమారి అనే వ్యక్తులు అకస్మాత్తుగా వచ్చి తమ భూమిలో 12 వందల చదరపు అడుగులు స్థలము వారిదని చెప్పడం ప్రారంభించారు. అయితే తాము ఆ స్థలాన్ని చట్టబద్ధంగా కొనుగోలు చేశామని దానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని చెబుతున్నా..వినకుండా దౌర్జన్యానికి దిగారని వాపోయారు.ఈ ఏడాది జనవరిలో 50 మంది వరకు గుండాలతో వచ్చి రాజకీయ నాయకుల పేర్లు వాడుతూ తమ స్థలాన్ని వారికి అప్పగించాలని బెదిరించారు అన్నారు.మా స్థలం వెనుక ఉన్న వారి స్థలం కూడా తమనే కొనుగోలు చేసి 35 లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. అయితే ఈ విషయంలో పుత్తూరుకు చెందిన టిడిపి నాయకుడు విజయబాబు జోక్యం చేసుకుని 20 లక్షలకు ఆ స్థలానికి ధర నిర్ణయించారు. వారు మాత్రం 25 లక్షలు ఇవ్వాలని బెదిరిస్తే తాము ఐదు లక్షలు ఇచ్చామని,తరువాత ఆ స్థలానికి సంబంధించిన వివరాలను రిజిస్ట్రేషన్ ఆఫీసులో కనుగొంటే ఆ సర్వే నెంబర్ లో ఆ స్థలమే లేదని తెలిసిందన్నారు.తర్వాత తాము ఒక రూపాయి కూడా ఇవ్వకుండా ఉండిపోయామన్నారు.ఈ నెల 22వ తారీకు వారు మంది,మార్బలంతో వచ్చి తమ డైరీ యూనిట్ మొత్తాన్ని ధ్వంసం చేసి ఆ స్థలంలోకి తమను రానివ్వకుండా చంపేస్తామని బెదిరించడంతో తాము అటువైపు వెళ్ళలేదన్నారు.ఈ విషయంపై నారాయణవనం సిఐకి ఫిర్యాదు చేసినా తమ కంప్లైంట్ తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై డి.ఎస్.పి కలుగచేసుకుని వారితో మాట్లాడినా రాజకీయ ఒత్తిడి వల్ల డీఎస్పీ సైతం ఏమి చేయలేకపోయారని విచారం వ్యక్తం చేశారు.కావున అధికారులు జోక్యం చేసుకుని తమ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని, తమకు జరిగిన నష్టాన్ని భర్తీ చేసి,తమ స్థలాన్ని తమకు అప్పగించాలని చేతులెత్తి వేడుకున్నారు.

## సంక్షేమ పథకాల అమల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ

**యాదమరి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమల్లో క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని చిత్తూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి కృష్ణ అన్నారు. ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు పథకాలు అందేలా క్షేత్రస్థాయి సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.. బుధవారం రైతన్న - మీకోసం వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా యాదమరి మండలం కినాటం పల్లి గ్రామంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అయినా అగ్రి టె క్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ పాత్ర ఏపీ ఏఐఎంఎస్ ఫార్మర్స్ యాప్ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. వ్యవసాయానికి సంబంధించిన సమాచారం డిజిటల్ రూపంలో పొందే విధానాన్ని రైతులకు వివరించారు. రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్పు, నీటి భద్రత, ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత, మామిడి రైతులకుప్రభుత్వ చేయూత తదితర విషయాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దీప, ఉద్యాన శాఖ, పశు సంవర్తక శాఖ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## మనువాదుల నుంచి రాజ్యాంగాన్ని పరిరక్షించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మనువాదుల దాడులు ప్రతి నిత్యం భారత రాజ్యాంగంపై జరుగుతూనే ఉన్నాయని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పౌరులపై ఉందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఉదయ్, ప్రవీణ్ పేర్కొన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఎస్వీయూ ప్రధాన ద్వారం వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యంమనవాదుల దాడులు భారత రాజ్యాంగంపై జరుగుతూనే ఉన్నాయని, అందుకు నిదర్శనమే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై జరిగినటువంటి దాడి అని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటిదాకా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దాడికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ ఇంచార్జి చిన్న, జిల్లా ఆఫీస్ బేరర్స్ హరిక్రిష్ణ, మోహన్ నగర నాయకులు వెంకటేష్, విష్ణు, నరేంద్ర, సురేష్‌పాల్గొన్నారు

**వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో....** ఎస్వీయూ వైఎస్సాఆర్సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్వీయూ ప్రధాన ద్వారం వద్దగల అంబేద్కర్ విగ్రహానికి ఎస్వీయూ వైఎస్సాఆర్సీపీ విద్యార్థి సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి లోకేష్, ఏపీవీహెచ్పీ అధ్యక్షులు ముని, విద్యార్థి సంఘం నాయకులు మహేష్, నిఖిల్, దిలీప్, విద్యార్థులు పెద్ద సంఖలో హాజరై ఘనంగా నివాళులర్పించారు.

**ఎస్వీయూలో ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం...** వర్సిటీలోని ప్రకాశం భవనంలో బుధవారం ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధారాణి, అధ్యాపకులు శ్యామ్ డేవిడ్ రాజు, ఎన్ఎల్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు సందర్రాజు, యోగేశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.





## వైఎస్సార్ కాంగ్రెస్ న్యాయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యుగంధర్ రెడ్డి

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో పార్టీ న్యాయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తిరుపతి నియోజకవర్గానికి చెందిన పదిరి యుగంధర్ రెడ్డి నియమితులయ్యారు. ఆయన బుధవారం తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ గురుమూర్తి ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి వేధించడానికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో, పార్టీ న్యాయ విభాగం బాధ్యత మరింత కీలకమైందని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలకు న్యాయపరంగా అండగా నిలిచి, పార్టీ పరిరక్షణకు మద్దతుగా నిలవాలని యుగంధర్ రెడ్డిని ఎంపీ కోరారు.



## విద్యార్థులు భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** విద్యార్థులు భారత రాజ్యాంగం పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని వెదురుకుప్పం వైఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృతంలో రాజ్యాంగ పరిషత్ రూపొందించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం తీసుకుందన్నారు. మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి గొప్ప విలువలను అందించిందన్నారు. యువతరం రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధుల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం ఏకగ్రీవంగా రాజ్యాంగ పీఠికను పట్టించి దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను, పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థుల చేత మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.




## ఆధార్‌లో వ్యక్తిగత విషయాలు గోప్యం హర్షనీయం

**టిడిపి బీసీ నాయకులు సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** డిసెంబర్ నెలలో రానున్న కొత్త ఆధార్ కార్డులో వ్యక్తిగత విషయాలన్నీ గోప్యంగా ఉంచుతూ కొత్తకారులను మంజూరు చేసే విధంగా నిర్ణయం తీసుకున్న మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం దర్శనీయమని టిడిపి బీసీ నాయకులు సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం అన్నారు. స్థానిక మున్సిపల్ పార్క్ ఎదురుగా ఉన్న తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ నెలలో విడుదల కానున్న కొత్త ఆధార్ కార్డులలో ఫోటో క్యూఆర్ కోడ్ మాత్రమే ఉంటాయని ఇందులో మన సొంత విషయాలను ముఖ్యంగా ఉండే కొత్తకారులను ఇవ్వనున్నారని తెలిపారు. అలాగే ఈ కొత్త ఆధార్ కార్డులో ఆధార్ నెంబరు పుట్టిన తేదీ మన చిరునామా వంటివి గోప్యంగా ఉంటాయని కేవలం ఫోటో క్యూఆర్ కోడ్ మాత్రమే కనిపించే విధంగా కొత్తకారులను తీసుకొస్తున్నారు అని దీనివల్ల కొన్ని రకాల ఉపయోగాలు ఉంటాయని సైబర్ నేరగాళ్ల మంచి రక్షణగా అలాగే హోటల్లో కార్యాలయాలు ఈవెంట్లో ఈవెంట్లలో ఆధార్ కార్డు ఫోటోగ్రాఫీలు తీసుకుని విలువ చేసే వారి నుంచి మనకు ఇటువంటి ఇబ్బందులు కలగవని , మరి కొంతమంది మోసగాళ్ల నుంచి రక్షణగా ఈ కార్డు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కొత్త ఆధార్ కార్డులతో మనిషి యొక్క వివరాలు పొందాలంటే ప్రభుత్వం నిర్ణయించిన అధికారులకు మాత్రమే మన వ్యక్తిగత విషయాలు తెలుస్తాయని అందువల్ల ఇటువంటి ఇబ్బందులు ప్రజలకు ఉండదని ఇలాంటి నిర్ణయం తీసుకున్న మన ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయం కష్టనీయమని కొనియాడారు.



## అయోధ్య రామాలయం పై భారతీయ సాంస్కృతిక జండా ఆవిష్కరణ

అయోధ్యలోని రామ మందిరం పై భారతీయ సాంస్కృతికను చూపేలా గర్భగుడి గోపురం పై కాషాయ వర్ణంలోని ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ , సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జెండాను ఆవిష్కరించారు. ప్రధానమంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించే ముందు జై శ్రీరామ్ అనే నినాదంతో ప్రారంభించారని 500 సంవత్సరాల నాటి సంకల్పం నేడు నెరవేరిందని రామ భక్తులందరూ ఆనందమయమై భక్తి పరవశంతో జై శ్రీరామ అంటూ నినాదాలు చేశారని, ఈ ధర్మ ధ్వజస్తంభం భారత సాంస్కృతి పునర్ వికాసానికి చిహ్నమని ప్రధాని అన్నారని అలాగే ఉత్తరప్రదేశ్ లోని ప్రజల మనలను ప్రధాని మోడీ పొందారని గుర్తు చేశారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. బుధవారం కె గొల్లపల్లి ఉన్నత పాఠశాల నందు రాజ్యాంగ దినోత్సవం పండుగ వాతావరణం లో నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పార్థసారధి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరేంద్ర బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కసిరాల ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ లలిత మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత ఆశయాలు ఎదగాలని తెలియజేశారు. 1949 నవంబర్ 26వ తేదీ రాజ్యాంగ పరిషత్ చే ఆమోదించబడిన రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి పూర్తిస్థాయిలో వచ్చిందన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి భారత దేశ రాజ్యాంగం పైన అవగాహన కలిగేటట్లు నిర్వహించడమైనది. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, ఉపాధ్యాయులు,, మదన్ మోహన్ రెడ్డి, చిన్న దొరై, నాగభూషణం మరియు పాఠశాల ఉపాధ్యాయులు సుల్తాన్, భాస్కర్ రెడ్డి దామోదర్ రెడ్డి, కనకాచారి,మధు సూధన్, చిట్టిబాబు, సుధాకర్, మహేష్, రంగనాథం, రాకేష్, రాజా, అరుణ కుమారి, రాజేశ్వరి, మంజుల, మంజులత భారతి, ఆషా, రమాదేవి, అక్తర్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి కళ్యాణకట్టలో.. శ్రీవారి సేవకులుగా అవకాశం కల్పించండి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి కళ్యాణ కట్టలో నాయి బ్రాహ్మణ సోదర సోదరీమణులకు శ్రీవారి సేవకులుగా అవకాశం కల్పించాలని ఏపీ నాయి బ్రాహ్మణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఆవుల పాటి బుజ్జి బాబు టీటీడీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక టీటీడీఏడీ బిల్డింగ్ ఎదుట నాయి బ్రాహ్మణ సోదర సోదరీమణులతో డోలు సన్నాయి లతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుజ్జి బాబు మాట్లాడుతూ తిరుమల శ్రీవారి కళ్యాణకట్టలో నాయి బ్రాహ్మణ సోదర సోదరీమణులకు శ్రీవారి సేవకులుగా అవకాశం కల్పిస్తారని కోరారు. కళ్యాణకట్టలో తమకు శ్రీవారి సేవ చేసుకునే అవకాశం కల్పిస్తే నాయి బ్రాహ్మణ సోదర సోదరీమణులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా మరింత ముందుకు వెళతారని తెలియజేశారు. నాయి బ్రాహ్మణ కులవృత్తులు రోజురోజుకు కనుమరుగు అవుతున్నాయి అని ఈ నేపథ్యంలో కనీసం శ్రీవారి ఉచిత సేవనైనా చేసుకుని తమ కుల వృత్తిని భవిష్యత్ తరాలకు చూపాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం టిటిడి యాజమాన్యం గుర్తించి నాయి బ్రాహ్మణ సోదర సోదరీమణులకు కళ్యాణకట్టలో శ్రీవారి సేవకులుగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు సుధాకర్, జయ కుమార్ బాబు, క్రాంతి హేమలత, నాయి బ్రాహ్మణ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం వేడుకలల్లో కాంగ్రెస్ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలల్లో భాగంగా తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ తమిళనాడు ఎంపీ సుధా రామకృష్ణ పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీ సుధా రామకృష్ణన్ మాట్లాడుతూ భారతదేశ పౌరులకు సమాన హక్కులు కల్పనకై, బడుగు బలహీన వర్గాలు వారు అభివృద్ధి చెందాలంటే రిజర్వేషన్ల ద్వారా సాధ్యమవుతుందని వారు ఆర్థిక స్వాలంబన పొందాలని మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. డిసిసి అధ్యక్షులు బాలగురువం బాబు మాట్లాడుతూ నేడు సమాజంలో అసమానతలు తొలగి బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతున్నారంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం వల్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చింతా మోహన్, పీసీసీ పరిశీలకులు మదన్మోహన్, ప్రధాన కార్యదర్శి కలిందర్, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయ కర్త తలపా దామోదరం రెడ్డి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త హరి,జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్, జిల్లా కోశాధికారి వేలు, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, సెల్ జిల్లా అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, గౌస్ బాషా, ఉపాధ్యక్షులు కృపానందం, కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి, వెంకటేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

